తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
31 డిసెంబర్ 2025
పేజీలు : 8





## జూలై 2026 వరకు కూనారం ఆర్.ఓ.బి నిర్మాణం పూర్తి చేయాలి

❍ ఆర్.ఓ.బీ పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి ❍ 4 నెలల కాలంలో జడ్పీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేయాలి ❍ పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,డిసెంబర్ 30(జనంసాక్షి) :** జూలై 2026 వరకు కూనారం ఆర్.ఓ.బి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ, జడ్పీ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు.పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించాలని కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారి కి సూచించారు.కంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, జూలై 2026 నాటికి ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి 2026 నాటికి అండర్ పాస్ నిర్మాణ పనులు రైల్వే శాఖ పూర్తి చేయాలని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని కలెక్టర్ తెలిపారు.

పెద్దపల్లి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ నిర్మాణ పనులు పూర్తి చేసి, అవసరమైన ల్యాండ్ స్కేపింగ్ పనులు చేపట్టాలని అన్నారు. అతిథి గృహం వద్ద వి.ఐ.పి లు బస చేసే సమయంలో భద్రత సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయ సమీపంలో నిర్మిస్తున్న జడ్పీ కార్యాలయం నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పనులలో వేగం పెంచాలని ఏప్రిల్ 2026 నాటికి జడ్పీ కార్యాలయం అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఈఈ ఆర్ %డ%బీ భావ్ సింగ్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కమిషనరేట్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

5లో

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి

### సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి



**సైదాపూర్ డిసెంబర్ 30 (జనంసాక్షి)** నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించబడ్డాయని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని,మద్యం తాగి వాహనాలను నడపవద్దని ఆమే సూచించారు. మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురిచేయవద్దన్నారు. బెల్ట్ షాపులు దుకాణదారులు నిర్ణీత సమయం వరకే విక్రయాలు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్ధరాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ

మిగతా9లో

## 96 కోట్ల 85 లక్షల రూపాయల సన్న రకం వడ్ల బోనస్ సోమ్ము రైతుల ఖాతాలలో జమ

❍ 333 కొనుగోలు కేంద్రాల ద్వారా 834 కోట్లతో, 3,49,118.400 క్వింటాళ్ళ దాన్యము కొనుగోలు పూర్తి

❍ ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,డిసెంబర్ 30(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో సన్న రకం వడ్ల కు బోనస్ కింద ఇప్పటి వరకు 96 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ - 2025-26 వరిధాన్యం కొనుగోళ్ల లో బాగంగా పెద్దపల్లి జిల్లాలో 333 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, డిసెంబర్ 29.12.2025 నాటికి 272 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తీ కావడం జరిగిందని తెలిపారు. మిగిలిన 43 కేంద్రాలలో ధాన్యం సేకరణ త్వరిత గతిన పూర్తీ కావడానికి చర్యలు తీసు కోవడం జరుగుతుందని ,ఇందులో బాగంగా, జిల్లాలో ఇప్పటివరకు 333 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ ఆదేశాల క్రమము కనీస మద్దతు ధర చెల్లించి, రూపాయలు 834 కోట్లతో, 3,49,118.400 క్వింటాళ్ళ దాన్యము కొనుగోలు చేయడం జరిగింది అన్నారు. ఖరీఫ్-2024-25 లో బాగంగా ఈ తేది నాటికి జిల్లాలో 2,90,420.941 క్వింటాళ్ళ దాన్యమును కొనుగోలు చేయగా, ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయడమైనది. ఈ కొనుగోలు చేసిన ధాన్యమును, కొనుగోలు కేంద్రాల నుండి ఎప్పటికప్పుడు రైస్ మిల్లర్లకు తరలించడం జరిగిందని తెలిపారు. నేటి వరకు ప్రభుత్వం ద్వారా, జిల్లాలో కనీస మద్దతు ధర రూపాయలు 822 కోట్ల నిధులను, సన్నరకము ధాన్యము కొనుగోళ్ల బోనస్ విషయమై ప్రభుత్వం ద్వారా 96 కోట్ల 85 లక్షల నిధులను



రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు.సి.ఎం.ఆర్ డెలివరి లో బాగంగా, ప్రభుత్వ నిబంధనల క్రమము ఖరీఫ్ - 2024-25 సీజన్ కి సంబంధించి 100% పూర్తి చేయడం జరిగింది, రబీ 2024-25 సంబంధించి నేటి వరకు 79% ప్రస్తుత ఖరీఫ్ - 2025-26 సీజన్ కి సంబంధించి కూడా సి.ఎం.ఆర్ డెలివరి ప్రారంబించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆర్జీ.1లో నిర్మ్రాణాత్మక సమావేశం



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం ఏరియా 1 జిఎం కార్యలయంలో గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఆర్జీ. 1 వివిధ విభాగాల అధికారులతో ఆర్జీ. 1 జిఎం డి. లలిత్ కుమార్ ఆదేశానుసారం ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగినది. గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సామావేశంలో తీసుకున్న నిర్ణయాలు పరిష్కారం జరిగినవని మరికొన్ని జరగవలసి ఉన్నదని అన్నింటికి సానుకుల వాతావరణంలో పరిష్కారం జరుగుతా యని సంబందిత అధికారులు తెలిపారు. ఇట్టి కార్యక్రమములో గుర్తింపు సంఘం ప్రతినిధులు వివిధ సమస్యల మీదా చర్చించడం జరిగినది. ఎజెండా అంశాలు ఆర్జీ.1 ఏరియా లెవెల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశం ప్రత్యేకంగా కొన్ని అంశాలను పేర్కొనడం జరిగినది.

### డిసెంబర్ 2025 స్ట్రక్చర్ కమిటీ డిమాండ్లు

ఆర్ .జి 1-ఏరియా నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అజెండా అంశాలు సింగరేణి ఆర్జీ-1 ఏరియా హాస్పిటల్ లో కంప్యూటర్స్ సరిగా పని చేయకపోవడం వల్ల ఎక్సరే రిపోర్ట్ లు సరిగా కనిపించడం లేదు. దీని వల్ల డాక్టర్స్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక వెంటనే కొత్త కంప్యూటర్‌లు ఏర్పాటు చేయాలి.తిలక్ నగర్, జవహర్లాల్ నెహ్రూ స్టేడియం వద్ద, గాంధీ నగర్,

మిగతా 7లో

## కాంగ్రెస్‌ని వీడి బీఆర్ఎస్‌లో చేరిన వార్డు సభ్యురాలు



**ముత్తారం డిసెంబర్ 30(జనంసాక్షి)** ముత్తారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ 5వ వార్డు సభ్యురాలు అనుము హేమలత -లక్ష్మణ్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీనీ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.కాగా పుట్ట మధుకర్ వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని,అభివృద్ధి కేవలం కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ముత్తారం గ్రామసర్పంచ్ సుధాటి రవీందర్ రావు, లక్కారం గ్రామసర్పంచ్ అత్తే చంద్రమౌళి, కేషన్ పల్లి మాజీ సర్పంచ్ నూనె కుమార్,గ్రామశాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, సీనియర్ నాయకులు చల్ల సమ్మయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ బాలికలకు అండగా ఉంట కోరుట్లనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు



**మల్లాపూర్, డిసెంబర్30 (జనంసాక్షి)** మడలంలోని రేగుంట గ్రామంలో తల్లి తండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన ఇద్దరు ఆడపిల్లలకు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా జువ్వడి నరసింగరావు ఫోన్ ద్వారమాట్లాడి అనాథలైన ఆ ఇద్దరు ఆడపిల్లలకు ధైర్యం చెప్పారు వారికి అండగా ఉంటామని వారు చదువుకోడానికి సహకరిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏనుగు రాజారెడ్డి పొన్నం భూమానందం మిట్టపల్లి రాజేశ్వర్ రెడ్డి మిట్టపల్లి నడిపి రాజారెడ్డి నేరెళ్ల రాజారెడ్డి నిమ్మల రాజేశం ఇనుగుర్తి వినోద్ మురళి సంతోష్ గుండో జి జనార్ధన్ ఎడమల నర్సారెడ్డి ఏనుగు రాజు బద్దం చిన్న రాజారెడ్డి ఎండి అకుర్ ఎలేటి రాజారెడ్డి బద్దం పెద్ద రాజారెడ్డి ముల్క గంగారం తదితరులు పాల్గొన్నారు

## సాతరంలో వారసంతా( అంగడి) ప్రారంభం



**మల్లాపూర్ డిసెంబర్30 (జనం సాక్షి)** మండలంలోని సాతారం గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో వారసంతను సర్పంచ్ పోతవేణి కిషన్ గౌడ్ ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి మరియు వార్డు సభ్యుల కలిసి ప్రారంభించారు. ప్రతి మంగళవారం గ్రామంలో వారసంత నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని మహిళలు బయట ఎక్కడ వెళ్లకుండా ఇక్కడనే అన్ని వస్తువులు అందుబాటులో ఉంటాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉడుగుల శేఖర్, ఎర్ర సులోచన రాజం, జంగా ముత్యం, ఓ లేపు పోషలు, ఆర్మూర్ మమత శ్రీనివాస్, బోండ్ల నర్సయ్య, మైదం లత,పౌడల నరేష్ అచ్చ దేవక్క చిన్న రాజాం, వి డి సి చైర్మన్ పోతర్ల ప్రవీణ్, కుర్మా చిన్నారెడ్డి, తిరుపతి విడిసి సభ్యులు పాల్గొన్నారు

## వైకుంఠ ఏకాదశి పర్వదినాన కిటకిటలాడిన దేవాలయాలు



**బోధన్, డిసెంబర్ 30 ( జనంసాక్షి ) :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం వైష్ణవ దేవాలయాలు కిటకిట లాడాయి. ఈ మేరకు బోధన్ పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం రామాలయంలో తదితర ఆల యాలతో పాటు ఇతర ఆలయాలలో సైతం భక్తులు వైకుంఠ ద్వారాలు గుండా వెళ్లి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. బోధన్ మండలంలోని పెగడాపల్లి రామాలయంలో సైతం వైకుంఠ ద్వారము ద్వారా ప్రజలకు, భక్తులకు దర్శనం కల్పించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**చిగురుమామిడి డిసెంబర్ 30(జనవరిసాక్షి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం 4గంటల నుండి భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం నుండి దర్శించుకునేందుకు బారులు తీరారు.భక్తుల దర్శనం కోసం స్వామివారిని పూలమాలతో విద్యుత్ బల్బులతో అర్చకులు శేషం శ్రీనివాస్ చార్యులు ఆధ్వర్యంలో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీనివాస్ చార్యులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తరద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడం అత్యంత పుణ్యఫలమని,సమస్త పాపాలు నశించి,మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం.పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో క్యూలో గంటలు తరబడి నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి దంపతులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆలయం వద్ద శ్రమదానం నిర్వహించారు.హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య,మాజీఎంపీపీ కొత్త వినీత రెడ్డి,పలు గ్రామాల సర్పంచులు కాటం సంపత్ రెడ్డి,బోయిని రమేష్,ఆకవరం భవాని శివప్రసాద్,కొంకట మౌనికచక్రధర్ ,పీచు సత్యనారాయణ రెడ్డి పోటు మల్లారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య,గ్రామ ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,జీల సంపత్ యాదవ్,శేషం నరసింహచార్యులు,పూల లచ్చిరెడ్డి,గందే రాజయ్య, ఎనగందుల శారదలక్ష్మణ్,బూర వీరేషం,దుబాల శ్రీనివాస్, వార్డు సభ్యులు పెసరు ప్రమీల శ్రీనివాస్, వంతడపుల దిలీప్ కుమార్, కాశ బోయిన రమేష్, మంథని ప్రియాంక మహేందర్, నాంపెల్లి శిరీష సురేష్,శ్రీమూర్తి శ్రీనివాస్,పెసరి రాధాకృష్ణ,ఆలయ మాజీ చైర్మన్ తాళ్లపల్లి రాజయ్య,గందే సంపత్ గంధ సంజీవ్ ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: బి మల్లేష్




**బోధన్, డిసెంబర్ 30 ( జనంసాక్షి ) :** బీడీ కార్మికులకు రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఈపీఎఫ్ పెన్షన్ పెంపుదలకై పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి మల్లేష్ స్పష్టం చేశారు. మంగళవారం నాడు రాకాసి పేటలో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు బి. మల్లేష్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో బీడీ కార్మికులకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలుకై, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఈపీఎఫ్ పెన్షన్ల పెంపుదలకై బీడీ కార్మికులందరూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పోరాటానికి సిద్ధం కావాలనిపిలుపునిచ్చారు. 27వ తారీఖున నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కమిటీలో యూనియన్ తీర్మానం చేసిందని తెలిపారు. అదేవిధంగా పనిచేస్తున్న కార్మికులు 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి, 58 సంవత్సరాలకు రాజీనామాలు చేసినటువంటి కార్మికులకు ఇచ్చేటటువంటి ఈపీఎఫ్ పెన్షన్ కేంద్ర ప్రభుత్వం వెంటనే 9వేల రూపాయలకు పెంచి ఇవ్వాలని బి. మల్లేష్ డిమాండ్ చేశారు. రాజీనామాలు చేసిన తర్వాత ఇచ్చేటటువంటి పెన్షన్ అతి తక్కువ కాడికి వస్తుందని అది కార్మికుల అనారోగ్యాలకు అయ్యే మందుల ఖర్చులకు కూడా సరిపోవడం లేదని అందుకని పై డిమాండ్ల సాధనకై బీడీ కార్మికులందరూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు జరిగే పోరాటానికి సిద్ధం కావాలని బి. మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బి. మల్లేష్ తో పాటు టి యు సి ఐ నాయకులు ఏ. గంగారాం, మీడియా కార్మిక కమిటీ నాయకులు ఇంద్ర, సవిత, రమా, మంజుల, నాగమణి, సావిత్రి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

### గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయాలు



**గంభీరావుపేట డిసెంబర్ 30(జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు గోవింద గోవింద నామ స్వరాలతో ఆలయాలు మారుమోగాయి అర్ధరాత్రి నుంచి ఆలయాలన్నీ కిక్కిరిసిపోయాయి మండల కేంద్రంలో శ్రీ సీతారాముల స్వామి ఆలయంతో పాటు శివాలయాలు గ్రామాల్లో ఉన్న అన్ని ఆలయాలు అర్ధరాత్రి 12 గంటల తర్వాత వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి అనంతరం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని అర్చనలు పూజలు ప్రారంభించి వేకువజామున భక్తులు నాలుగు గంటల నుండి ఆలయాలలో సందడి మొదలైంది చిన్నపిల్లలు చలిని లెక్కచేయకుండా వందల సంఖ్యలో ఆలయాల్లో క్యూ కట్టారు వివిధ ఆలయాల్లో భక్త ఆదరణతో మండలంలోని అన్ని ఆలయాలు భక్తులతో కిటికీటి లాడింది, ఆలయాలన్నీ గోవింద నామస్మరణతో మార్మోగాయి,

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి సేవలో ప్రభుత్వ విప్

**రుద్రంగి డిసెంబర్ 30 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో ప్రహల్లాద పర్వతం పై కొలువుదీరిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణ ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి వార్డు సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగం పట్టుకుని సమాజ మేల్కొలుపుకు ప్రయత్నం చేస్తున్నా



## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, (జనంసాక్షి) : పదే పదే మా తండ్రి ఆశయాల సాధన కోసమే పనిచేస్తున్నానని చెప్తున్న మంత్రి శ్రీధర్ బాబు మీ తండ్రి శ్రీపాదరావుకు నిజమైన వారసుడివి అయితే నీ తండ్రి ఆశయాలు ఏంటో ఈ సమాజానికి చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సవాల్ చేశారు. మంగళవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తండ్రి ఆశయాలంటే చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తానని చెప్పి ఇప్పటి వరకు పూర్తి చేయకపోవడమేనా అనిప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గెలిచిన రెండు రోజులకే ఇసుక బంద్ చేయిస్తానని మాట ఇచ్చి ఇప్పటి వరకు ఇసుక బంద్ చేయించకపోవడమేనా ...యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని మభ్యపెట్టి ఇప్పటి వరకు నలుగురికి ఉద్యోగాలు పెట్టించకపోవడమేనా తండ్రి ఆశయాలంటే అని ప్రశ్నించారు. చెప్పిన మాటలను రికార్డు ప్రకారం అడిగితే సమాధానం చెప్పకుండా దొంగచాటున చీకట్లో వీడియోలు పెట్టించడం, చెప్పులతో కొట్టిస్తానని అనిపిస్తున్నాడని ఆయన అన్నారు. తనను తిట్టేవాళ్లంతా తనవాళ్లేనని తనకు తెలుసునని, వాళ్లు తనకు శత్రువులు కాదని కేవలం దుద్దిళ్ల కుటుంబమే తనకు శత్రువులన్నారు. సమాజాన్ని మేల్కొల్పాలనే తపన పడుతుంటే తనను తనవాళ్లతో చెప్పులతో కొట్టిస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని, తాను ఊకదంపుడు బెదిరింపులకు భయపడనని, నేరుగా బాజాప్తా ప్రశ్నిస్తున్నానని అన్నారు. తాను అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, తాను తుపాకి పట్టుకుని తిరుగడం లేదని రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నానని ఆయన వివరించారు. ప్రజల ఓట్లతో గెలిచినవాళ్లే ప్రజల ఆకలి కష్టాలు తీర్చుతారని, ఈ క్రమంలో తాను ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నానని, తన కంఠంలో తుది శ్వాస ఉన్నంత వరకు పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఆదివరహాస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి శోభ

### ఉత్తర ద్వారాన దర్శించుకున్న వేలాదిమంది భక్తులు



**మంథని, (జనంసాక్షి) :** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు ఆదివారం స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన మహా విష్ణుమూర్తిని ఉత్తర ద్వారాన దర్శించుకుని అనంతరం ఆదివారస్వామిని దర్శించుకున్నారు. ఈ విశేష పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొనికేన రవి, ఆర్ జి త్రీ జి ఎం సుధాకర్ రావు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన అతిథులను టెంపుల్ ఈవో కాంతారెడ్డి తో పాటు కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆత్మీయంగా స్వాగతించారు. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా తీర్థ%-%ప్రసాదాలు అందజేసి స్వామివారి ఆశీస్సులు ప్రసాదించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, ఇనగంటి ప్రేమలత జగన్నాధ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు పలు పార్టీల నాయకులు కుటుంబ సమేతంగా హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

## అగ్నిప్రమాద బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితుడు ఇందారపు విజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన ఇందారపు విజయ్ ఇంట్లోఅగ్నిప్రమాదం జరిగి పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఆ ఇంటిని సందర్శించి పరిశీలించిన ఆయన విజయ్ కుటుంబాన్ని పరామర్శిం చారు. అగ్నిప్రమాదంలో ఇంట్లోని వస్తువులు, బట్టలు, నగదు, నగలు సర్వం కోల్పోయాడని, ప్రభుత్వం, అధికారులు తగిన సాయం అందించాలని అన్నారు. అలాగే గుం జపడుగు గ్రామంలో ఇందారపు కొమురమ్మ, ఇందారపు లింగయ్యలు ఇటీవల మరణించగ వారికుటుంబాలను పరామర్శించారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం

### జాన్కంపేట్ గ్రామ ఉపసర్పంచ్ నీలం కృష్ణ

**ఎడపల్లి, డిసెంబర్ 30 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని గ్రామ ఉప సర్పంచ్ నీలం కృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన విధానం, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులు, ఎదురవుతున్న సమస్యలపై సవివరంగా చర్చించారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతుల లోపాలు, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర అంశాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యాభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే, ఎంపీతో పాటు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి గ్రామ సర్పంచ్ సహకారంతో అన్ని విధాలా కృషి భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయుల సేవలను ఆయన కొనియాడుతూ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామ పాలకవర్గం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కృష్ణ హామీ ఇచ్చారు.



## ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన

### ఎడపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు



**ఎడపల్లి, డిసెంబర్ 30 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) ఆధ్వర్యంలో మంగళవారం బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉపసర్పంచ్ మచ్కూర్ గంగాధర్, వార్డ్ మెంబర్లు సుదర్శన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి, ఎడపల్లి గ్రామ సమస్యల పైన చర్చించగా ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు పాలకవర్గం స్పష్టం చేశారు.

## మండల అధికారులను కలిసిన సర్పంచులు



**బోధన్, డిసెంబర్ 30 ( జనంసాక్షి ) :** సాలూర మండల అధికారులను మంగళవారం వివిధ గ్రామాల సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు మందర్న గ్రామ సర్పంచ్ రావుబా సావిత్రి గంగాధర్, ఖాజాపూర్ సర్పంచ్ చింతం నాగయ్య, కుమ్మన్ పల్లి సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి తదితరులు ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శశి భూషణ్ తదితరులను కలవడంతో పాటు వారిని ఘనంగా సన్మానించారు.

## వైకుంఠ ఏకాదశి

**డిసెంబర్ 30 ( జనంసాక్షి )**ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో శివ కేశవ ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు,తుమ్మ రాజేందర్ ఎదునూరి రామచంద్రము, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

## పేద కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచిన హెల్పింగ్ హ్యాండ్స్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన గౌడ సంఘం పెద్దమనిషి వడ్లకొండ పెద్ద మల్లయ్య గౌడ్ మృతి పేద కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. పేదరికం కారణంగా చివరి దహన సంస్కారాలకు కూడా అవసరమైన ఆర్థిక సాయం లేక కుటుంబం అశక్త స్థితిలో నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటారు. దహన సంస్కారాల నిర్వహణ కోసం రూ.20,000 నగదు సాయం అందించడమే కాకుండా, రైస్ బ్యాగులు, నిత్యావసర సరుకులు అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఇకపై కూడా కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు భరోసా ఇచ్చారు. ఈ సహాయక కార్యక్రమంలో గీసగోని శ్రీనివాస్, గరిగంటి విష్ణు, మచ్చ గణేష్, వడ్లకొండ వడ్లకొండ శంకర్‌తో పాటు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధాన చౌరస్తాలో ఎమ్మెల్యే మక్కాన్ ఫ్లెక్సీకి పాలాభిషేకం



**గోదావరిఖని, జనంసాక్షి :** గౌడ సంఘం ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు పాలాభిషేకం. ఈరోజు గోదావరిఖని చౌరస్తాలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యేరాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కి పాలాభిషేకం చేశారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే బట్టి విక్రమార్కకు శ్రీధర్ బాబుకి ధన్యవాదాలు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అసెంబ్లీలో గౌడ్స్ ల ఉపాధి కోల్పోయారని ఈత చెట్లు పోయి ఉపాధి కరువైందని అసెంబ్లీ వేదికగా తెలపడం సంతోషంగా ఉందని గౌడ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మెరుగు హనుమంతు గౌడ్, బాలసాని స్వామి గౌడ్, కోట రవి గౌడ్, మంద రమేష్ గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, బెందె నాగభూషణంగౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు, అరెల్లి పోశం గౌడ్, పొన్నం అంజయ్య గౌడ్, గడ్డం రవి గౌడ్, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, మోడెమ్ సురేందర్ గౌడ్, బండారి రవి గౌడ్, గున్నాల శ్రీధర్ గౌడ్, మచిడి మహేందర్ గౌడ్, గణగోని భాస్కర్ గౌడ్, చేపూరి శ్రీనివాస్ గౌడ్,నేరెళ్ల దామోదర్ గౌడ్, మొక్క రాజయ్య గౌడ్, వేగొలపు శ్రీనివాస్ గౌడ్, నర్సగౌడ్, మేడగొని లక్ష్మీనారాయణ గౌడ్, గోపగొని సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్ లో ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు



**ముస్తాబాద్ డిసెంబర్ 30 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి మరియు శివకేశాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకార సేవలు నిర్వహించగా, స్వామివారి దర్శనార్థం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.వైకుంఠ ద్వార దర్శనానికి ఉదయం నుంచే భక్తులు క్యూలలో బారులు తీరారు ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది స్వామివారి కృపతో భక్తులకు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు కలగాలని ఆలయ పూజారులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సక్రమంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తన్నీరు గౌతం రావు, గౌరవాధ్యక్షులు తన్నీరు మలహర్ రావుతో పాటు సభ్యులు తన్నీరు ప్రభాకర్ రావు, ద్యావతి పండరి, మురికి కాశీనాథం, అన్నమనేని సుధాకర్ రావు, వెన్నమనేని రాంచందర్ రావు, తన్నీరు రాంమోహన్ రావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన ఏర్పాట్లు, ప్రసాద పంపిణీ, క్యూల నిర్వహణను సజావుగా చేపట్టినట్లు ఆలయ కమిటీ తెలిపారు.కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిభావంతో ముగిసింది ఈ కార్యక్రమంలో పెద్దిగారి శ్రీనివాస్,ఉప సర్పంచ్ కోల కృష్ణ, కోల సతీష్,లక్ష్మణరావు,చెక్కపల్లి రాజు,రఘు రావు,వంగ దేవయ్య,కొప్పు రాజ, లచ్చిగారి రమేష్,వరి వెంకటేష్, పారిపెల్లి శ్రీనివాస్,సురేష్, సతీష్,శ్రీను,మాచర్ల బాలయ్య తదితరులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## వంద్రికల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ను తనిఖీ చేసి అసహనం వ్యక్తం చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా గాంధారి మండలం వంద్రికల్ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను వరండాలో కూర్చోబెట్టి తరగతులు నిర్వహిస్తున్న విధానం పై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు తగిన తరగతి గదుల్లోనే బోధన జరగాలని స్పష్టం చేశారు.అలాగే పాఠశాల ఆవరణ చుట్టూ చెత్తా చెదారం పేరుకుపోయి ఉండటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం తయారు చేస్తున్న వంట గదిని కలెక్టర్ పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పాఠశాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఉపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ని కి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.శానిటేషన్ లో నిర్లక్ష్యం వహించిన పంచాయితి సెక్రటరి వెంకటాచారి కి నోటీసులు జారీ చేయాలని పంచాయతీ అధికారి మురళీ నీ కలెక్టర్ ఆదేశించారు.ప్రైమరీ స్కూల్ లో అందించిన ఫ్రీ స్కూల్ కిట్ మెటీరియల్ చిన్నారులకు అందుబాటులో ఉంచాలని , అన్ని ప్రైమరీ స్కూల్ లో ఫ్రీ స్కూల్ కిట్ చిన్నారులకు ఉపయోగపడేలా ఉపయోగించాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, డీఈఓ రాజు, డి ఆర్ డి ఓ సురేందర్, డిపిఓ మురళి, తహసిల్దార్ రేణుక, ఎంపీడీవో సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

**చందుర్తి( జనం సాక్షి):** నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని ఎస్సై. జె. రమేష్ మంగళవారం తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి నుంచి ఇతరులకు ఇబ్బంది కలిగించే నిషేధిత వస్తువుల వినియోగం నిషేధమని ఆయన స్పష్టం చేశారు. యువత మద్యం మత్తులో వాహనాలు నడపడం, రహదారులను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దం చేస్తూ వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేసే స్థాయిలో చర్యలు తీసుకుంటారని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు రాత్రి వేళల్లో తమ పిల్లలు ఎక్కడ ఉన్నారనే విషయాన్ని గమనించి, వారు బయట తిరగకుండా నియంత్రణ చేపట్టాలని ఎస్సై సూచించారు. పోలీసుల ఆదేశాలకు సహకరించి శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు.

## పౌర హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి




**ముత్తారం డిసెంబర్ 30(జనంసాక్షి)** రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి,ఏ ఎస్సై సత్తయ్య,ఆర్ఐ రాజబాబు అన్నారు.మంగళవారం ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటాయని,భంగం కలిగించిన వారు ఎంతటి వారైనా సరే శిక్షార్హులవుతారన్నారు.కుల,మత, వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యం,సోదరి భావంతో ఉండాలన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సిఎం కెసిఆర్ దళిత,గిరిజనులకు నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ కల్పిస్తూ వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు.అనంతరం ఆర్ఐ రాజబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఐక్యతతో శాంతియుతంగా సమానత్వంతో కలిసి మెలిసి ఉండాలని,విద్యతోనే విలువలు పెరుగుతాయి కాబట్టి పిల్లలకు మెరుగైన విద్య అందేలా తల్లిదండ్రులు బాధ్యతలు చేపట్టాలన్నారు.పిల్లల చదువులు మధ్యలోనే ఆపివేయకుండా వారిని ప్రోత్సహించి చదివిస్తే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పిస్తున్న పౌర హక్కులపై పూర్తి అవగాహన కలుగుతుందని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్, ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్,వార్డు సభ్యులు దాసరి దామోదర్, మహమ్మద్ ఖాజా,రత్న రాజేశ్వరి,కారోబార్ ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, సోషల్ వెల్ఫేర్ అధికారి ప్రశాంత్, గ్రామ పోలీసు అధికారి వెంకట్ రెడ్డి, గ్రామ పాలనాధికారి కుమార్ స్వామి, సిఆర్పి సమ్మయ్య, తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజాపూర్ పంచాయతీ కార్యదర్శి పై డిపిఓ కు ఫిర్యాదు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీకి సంబందించిన ఇంటి పన్ను, ఇతర పన్నులు వసూలు చేసి, వచ్చిన మొత్తాన్ని తన వ్యక్తిగత అవసరాల కొరకు వినియోగించినందుకు అతనిపై తగు చర్యలు తీసుకోగలరని కోరుతూ మంగళవారం పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యకు రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, వార్డు సభ్యులు కాల్వ రజిత-శ్రీనివాస్,వార్డు సభ్యులు కన్నూరి శశికుమార్, పుల్లెల సుమన్ లు ఫిర్యాదు చేశారు. గ్రామ ప్రజల నుండి ఇంటి పన్నులు ఇతర పన్నులు వసూలు చేసి, ఆ వచ్చిన మొత్తాన్ని తను ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా, తన వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు మాకు సమాచారం అందింది. మేము పంచాయతీ కార్యదర్శిని జనరల్ బాడి మీటింగ్ నందు అడుగగా, సమాదానం దాటవేస్తూ గతంలో వసూలు చేసిన పన్నుల గురించి, మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. కానీ గతంలో చేసిన పెండింగ్ బిల్లులు, ఖాతాల గురించి మొత్తం సుమారు రూపాయలు 8,00,000 లు అప్పులు ఉన్నట్లు చూపించినట్లు వారు ఫిర్యాదులు పేర్కొన్నారు. గ్రామ ప్రజల నుండి వసూలు చేసిన పన్నుల మొత్తం గ్రామ అభివృద్ధి కొరకు, ఇతర ప్రభుత్వ ఫలాల కొరకు మాత్రమే వినియోగించాల్సి ఉండగా, పన్నులను దుర్వినియోగం చేయడం చట్ట విరుద్ధం, ప్రజల నమ్మకానికి విరుద్ధం.. దీనివల్ల గ్రామపంచాయతీకి తీవ్రంగా ఆర్థికంగా నష్టం జరిగింది. కావున రాజాపూర్ పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులు పేర్కొన్నారు.

## సైకత దశావతారాలకు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



**ఆర్మూర్,డిసెంబర్ 30 (జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని విష్ణుమూర్తి దశావతారల సైకత శిల్పాల ప్రదర్శనకు జనాలు నీరాజనం పడుతున్నారు.స్పార్క్ మీడియా లావణ్య, విజయ అగర్వాల్ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఉదయం అగ్గు స్వామి,పండితులచే హెూమం నిర్వహించి ప్రదర్శనను ప్రారంభించారు. ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పూజ కార్యక్రమం నిర్వహించారు.విజయవాడకు చెందిన బాలాజీ వరప్రసాద్ దశావతారంలో సైకత శిల్పాలైన గణపతి, పరమశివుడు,మత్స్యావతారం, కుర్మావతారం, వారహ అవతారం, నర్సింహస్వామి, వామన,శ్రీరాముడు,శ్రీకృష్ణుడు,బలరాముడు అవతారాలతో పాటు అనంత పద్మనాభస్వామి ప్రజలను,భక్తులను అలరిస్తున్నాయి. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు బింగి నరేందర్ గౌడ్,రాజు హిందుత్వాన్ని ప్రతిబింబించే విష్ణుమూర్తి దశావతారాల ప్రదర్శనను తిలకించారు.ఇసుక రేణువులతో ఉత్తర తెలంగాణ ఆర్మూర్ ప్రాంతంలో విష్ణుమూర్తి దశావతారాల అద్భుత ప్రక్రియ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్పార్క్ మీడియా లావణ్య, విజయ అగర్వాల్ పేర్లను నమోదు చేయడం జరిగిందన్నారు.దాదాపు 200 టన్నుల ఇసుకతో, 12 రోజులు శ్రమించి అద్భుత ఇసుక శిల్పాల కళాఖండాలను నిర్మించారన్నారు. బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్లను, మెమెంటోల్లను వారికి అందజేశారు.ఈ సందర్భంగా స్పార్క్ మీడియా ప్రతినిధులు విజయ్ అగర్వాల్,లావణ్య మాట్లాడుతూ సైకత శిల్పాల విష్ణుమూర్తి దశావతారాలతో ఆర్మూర్ పట్టణంలో ప్రదర్శించేందుకు సహాయ సహకారాలు అందించిన బాలాజీ వరప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా సైకత శిల్పాల ప్రదర్శనకు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించడం ఆనందంగా ఉందని అన్నారు. బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించిన ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ రామలింగేశ్వర ఆలయం వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారాదర్శనం



**మల్లాపూర్ డిసెంబర్30 (జనం సాక్షి)**వైష్ణవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడేసమయం ధనుర్మాసం. ఈ మాసంలోవచ్చే పవిత్రమైన రోజు వైకుంఠ ఏకాదశి.ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. కానీ,సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందువచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులోప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే 'మార్గం' మధ్య ఈ ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లుతెరుచుకొని ఉంటాయని వైష్ణవ ఆలయాల్లోని ఉత్తర ద్వారం వద్ద భక్తులు తెల్లవారుజామునేవేచి ఉంటారు. అసలు వైకుంఠ ఏకాదశి విశిష్టత ఏమిటి? దీని వెనుక ఉన్న పురాణగాథలేంటో చూద్దాం..వైకుంఠ ఏకాదశి రోజున మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడనీ, అందుకే దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందని చెబుతారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశిగా పేర్కొంటుంటారు. ఉత్తర ద్వారాన్ని తెరిచి ఉంచి ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ రోజు తెల్లవారు జామున ఉత్తర ద్వారం గుండా వెళ్ళి స్వామిని దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని చెప్తారు. అందుకే ఈ ఉత్తర ద్వారాన్ని వైకుంఠ ద్వారంగా పిలుస్తారు. సందర్భంగా వాల్గొండలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో భక్తులు తెల్లవారుజామున ప్రత్యేక పూజలతో ఉత్తర ద్వారా ప్రవేశం చేసి దర్శించుకున్నారు. ఆయా గ్రామాల్లో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వారా ప్రవేశం భక్తులు చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర ఆలయంలో శివునిపై సూర్యకిరణాలు పడడం విశేషం.

## ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు కొనసాగించాలి

## జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (జనం సాక్షి)**దేశంలో మహాత్మా గాంధీ పేరుతో అమలులో ఉన్న ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని దేశంలోని పేదలు, కూలీలు, గ్రామీణ ప్రజలకు జీవనాధారం కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఉపాధి కల్పించాలనే 2005లో పథకాన్ని తీసుకువ చ్చిందని ఆయన అన్నారు. ఉపాధి హామీ చారిత్రక సంక్షేమ పథకమని, గాంధీజీ పేరు తీసేయడం ద్వారా ఆయన ఆశయాలను, త్యాగాలను తుంగలో తొక్కే ప్రయత్నమని కేంద్ర ప్రభుత్వం చేయడం సరికాద'న్నారు.ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ఇదే నిదర్శనమన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి 90 శాతం నిధులు ఇస్తుండగా, కొత్త చట్టంతో 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం ఇస్తుందని, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని అనడం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడవడమేనన్నారు. నిధులు తగ్గించడం,పేరును మార్చే ప్రయత్నం సరికాదని, గాంధీజీ ఆశయాలే దేశానికి మార్గదర్శకమని,, ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు కొనసాగించాలని ఆయన కోరారు.

## విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

### హెచ్,ఎం,లకావత్ మోతిలాల్

**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 30 (జనం సాక్షి)**సిరిసిల్లలోని కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ వీడ్కోలు సమావేశంలో ఏర్పాటు చేశారు. స్కూల్ అసిస్టెంట్ హిందీ గా పనిచేస్తున్న మహమ్మద్ నసీరుద్దీన్ ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ మోతిలాల్ మాట్లాడుతూ సమాజానికి ఉపాధ్యాయులు ఆదర్శనీయులని, 29 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని పవిత్ర కార్యంగా భావించి అనేక మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన నసీరుద్దీన్ సేవలను కొనియాడారు. ఉపాధ్యాయుడిగా తన బాధ్యతలు సక్రమంగా నిర్వహించారని అన్నారు. నసీరుద్దీన్ ను ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉమా, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, స్టాఫ్ సెక్రటరీ శంకర్ గౌడ్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు వివిధసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



## యూరియా విక్రయ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి

### క్లస్టర్ అధికారి అనుపాల రవీందర్



**బోధన్, డిసెంబర్ 30 ( జనంసాక్షి ) :** రైతులకు యూరియా కొరతను నివారించడంతో పాటు ప్రతి ఒక్క రైతుకు యూరియా అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా యూరియా విక్రయ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని సహకార సంఘం క్లస్టర్ అధికారి అనుపాల రవీందర్ స్పష్టం చేశారు. మంగళవారం బోధన్ మండల వ్యవసాయ శాఖ అధికారి సంతోష్ తో కలిసి రైతువేదికలో యూరియా విక్రయాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం యూరియా అమ్మకంలో ప్రతి సేల్ పాయింటు దగ్గర టెంటు మరియు మంచి నీటిని ఏర్పాటు చేయాలన్నారు. అమ్మిన ప్రతీ రైతు యొక్క పట్టాపాసు పుస్తకము, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకోవాలన్నారు. సేల్ పాయింటులో యూరియా ఎల్లపుడు అందుబాటులో ఉండాలని, ఒకవేళ తక్కువగా ఉంటే వెంటనే సంబంధిత ఆఫీసరు తెలిపి ఇండెంట్ పెట్టుకొని స్టాక్ తెప్పించు కోవాలని ఆదేశించారు. సేల్ పాయింటులో సమయపాలన పాటించాలని క్లస్టర్ అధికారి అనుపాల రవీందర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, 11 సహకార సంఘాలకు చెందిన కార్యదర్శులు సేల్స్ మెన్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని అధిగమిస్తే కఠిన చర్యలు తప్పవు

### మల్లాపూర్ ఎస్సై కే రాజు




మల్లాపూర్, డిసెంబర్30 (జనంసాక్షి) న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు.సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠినమైన చర్యలు తప్పవు అని ఎస్సై కే.రాజు అన్నారు. డిసెంబర్ 31 రాత్రి నూతన సం వత్సర వేడుకల్లో, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడితే ఎంతటి వారైన సహించేది లేదు. తల్లిదండ్రులు పిల్లల పై భాధ్యత వహించాలి రాత్రి వేళల్లో బయటకు పంపకూడదు.

## మై ప్యాడ్ మై రైట్ గురించి రెసిడెన్షియల్ పిల్లలకు అవగాహన



సదా శివనగర్ డిసెంబర్ 30( జనం సాక్షి) కామారెడ్డి జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (%TGSWRDC-W%), కామారెడ్డిలో శానిటరీ న్యాప్కిన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. శోభారాణి అధ్యక్షత వహించారు. మహిళల ఆరోగ్యం, మాసిక ధర్మ పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "మై ప్యాడ్ %-% మై రైట్" కార్యక్రమం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, స్వయం సహాయకసంఘాల ద్వారా శానిటరీ న్యాప్కిన్ల తయారీని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.పాథమిక ఆరోగ్య కేంద్రం ఎస్.ఎస్.నగర్ వైద్యాధికారి డా. ఆస్మా మాసిక ధర్మ చక్రంలోనిఫాలిక్యులర్ దశ, ఓవరీయన్ దశలు, హార్మోన్ల పాత్ర, హెచ్‌పీవీ, హెచ్ఐవీ వంటి వ్యాధులు మరియు ప్రజనన ఆరోగ్యంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన శానిటరీ న్యాప్కిన్ల నమూనాలను విద్యార్థినులకు పంపిణీ చేసి, వాటి వినియోగం, లాభాలు, సురక్షిత పారవేయు విధానాలపై వివరించారు.లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు బ్యాంకింగ్, ఆర్థిక అవగాహన ఎంతో కీలకమని తెలిపారు. సిడ్స్ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఆర్.వై. గంగాధర్ రావు సమాజాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్రను వివరించారు. స్వయం సహాయక సంఘ సభ్యురాలు శ్రీమతి ఎన్. లత తన అనుభవాలను విద్యార్థినులతో పంచుకున్నారు.

## డోర్ పోస్టర్లు అంటిస్తున్న సైబర్ క్రైమ్ వారియర్ రాజశేఖర్




**ముస్తాబాద్ డిసెంబర్ 30 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో జరుగుతున్న సైబర్ క్రైంని నియంత్రించడం కోసం మండల ప్రజలకు అవగాహన కల్పించడం కోసం జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే నేతృత్వంలో పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా ముస్తాబాద్ ఎస్సై గణేష్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల ప్రధాన కూడళ్ళతో పాటు,హెూటల్స్, ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్ వద్ద డోర్ పోస్టర్స్ అంటించడం జరిగింది. ఈ సందర్బంగా ఎస్ఐ గణేష్ మండల ప్రజలకు సైబర్ క్రైం పట్ల పలుమార్లు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. అయినప్పటికీ మరింత సమాచారం అప్రమత్తత నిమిత్తం మండలం సైబర్ క్రైం వారియర్స్ అనే ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. సైబర్ క్రైం వారియర్స్ సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పిస్తూ అపరిచిత కాల్స్ అటెండ్ చేయవద్దని, ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు.టెలికంకంపెనీల పేరుతో వచ్చే ఫ్రాడ్ కాల్స్ ని గుర్తించి ఫోన్ లో సంభాషణలుకొన సాగించకూడదుఅన్నారు.అపరిచితుల ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ కి ఓటిటి నంబర్ చెప్పకూడదు. ఆన్లైన్ లో జాబ్స్ పేరుతో సహితం మోసాలు జరుగుతున్నట్లు గుర్తించలన్నారు. ప్రైజ్ మని గెలిచారనివచ్చేఫోన్కాల్స్నినమ్మకూడదన్నారు.మండల పరిధిలో ఎక్కడైనా సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైం పట్ల అవేర్ నెస్ డోర్ పోస్టర్స్ అంటిస్తున్న ముస్తాబాద్ పోలీసు స్టేషన్ సైబర్ క్రైమ్ వారియర్ రాజశేఖర్.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా గాంధారి మండలం వండ్రికల్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని స్టోర్ రూమ్‌ను పరిశీలించి, అక్కడ నిల్వ ఉంచిన కోడిగుడ్ల నాణ్యత, భద్రతా ప్రమాణాల పై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం అంగన్వాడి కేంద్రానికి హాజరైన చిన్నారులతో కలిసి రైమ్స్ పాడిస్తూ, వారి విద్యా ప్రమాణాలు, అభివృద్ధి స్థితిగతులపై ఆరా తీశారు. చిన్నారులతో మమే కమై వారిని ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందించే పోషకాహారం నాణ్యంగా ఉండాలని, పిల్లల శారీరక-మానసిక అభివృద్ధికి ఉపయుక్తంగా కార్యకలాపాలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా, కిటికీలు, తలుపులు దెబ్బతిన్న స్థితిలో ఉన్నాయని గుర్తించిన ఆయన, వాటి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చిన్నారుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా అంగన్వాడి కేంద్రాలు సురక్షితంగా, పరిశుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైన నిధులు సమకూర్చి, మరమ్మత్తుల పనులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు.కలెక్టర్ వెంట డి డబ్ల్యు ఓ ప్రమీల, తహసిల్దార్ రేణుక, సూపర్వైజర్, అంగన్వాడి టీచర్, డి ఆర్ డి ఓ సురేందర్, ఉన్నారు.

# కమిషనరేట్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..
- తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు..
- ఆనందంగా వేడుకలు జరుపుకోండి..



**గోదావరిఖని, జనంసాక్షి :** డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10.00 గంటల నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించబడుతుంది. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, బైండ్‌ఓవర్ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు దూరంగా ఉండాలని పలు సూచనలు చేస్తూ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటన విడుదల చేశారు.

డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి ప్రమాదాల నివారణ, అక్రమ సిట్టింగులు, బహిరంగంగా మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధించడం వంటి సంఘటనలను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణతో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించబడుతుంది.

ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలి. కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలకు అనుమతి ఉండదని, అలాగే వేడుకల ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సిబ్బంది నియామకం తప్పనిసరి అని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్కెస్ట్రా, డీజేలు, మైకుల వినియోగం, బాణసంచా పూర్తిగా నిషేధించబడింది. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వము అనుమతించిన సమయపాలనను తప్పనిసరిగా పాటించాలి.

డిసెంబర్ 31 రాత్రి 10.00 గంటల నుండి నిర్వహించే స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్‌లో మద్యం సేవించి నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడిపిన వారిని అదుపులోకి తీసుకొని వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, బైండ్‌ఓవర్ వంటి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

ముఖ్యంగా యువతపై ఏదైనా కేసు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాల కోసం వీసాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత మద్యం సేవించకుండా జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

వేడుకల సందర్భంగా ఎలాంటి అప్రశుతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికెట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు వంటి ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# విశ్వబ్రాహ్మణుల సమస్యలపై గొంతెత్తిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్..

- ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ప్రతినిధులు..
- ప్రభుత్వం విశ్వకర్మలను ఆదుకోవాలి..

**గోదావరిఖని, జనంసాక్షి :** వృత్తులు కోల్పోయి, ఉపాధి లేక, దినదినం ఆర్థికంగా చితికిపోయి, అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న విశ్వబ్రాహ్మణ జాతి సమస్యలను అసెంబ్లీ వేదికగా మాట్లాడిన ఎమ్మెల్యే మఖన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని మణికొండలోని వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ప్రతినిధులు. ప్రపంచీకరణ, కార్పొరేటీకరణతో సమూలంగా వృత్తిని కోల్పోయి దినసరి కూలీలుగా మారి, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఆత్మహత్యలకు పాల్పడుతున్న కమ్యూనిటీగా విశ్వకర్మలు అరిగోసలు పడుతున్నారని, సుదీర్ఘ పాదయాత్రలో గ్రామాల్లో విశ్వబ్రాహ్మణుల దీన స్థితిని ప్రభుత్వం, అన్ని రాజకీయ పార్టీల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశామని, ఇటువంటి దశలో అసెంబ్లీలో తమ సమస్యల గురించి ప్రస్తావన తీసుకొచ్చి మా కన్నీళ్లను ప్రభుత్వం దృష్టికి ఎలుగెత్తి చాటిన మకన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి జాతి సర్వదా రుణపడి ఉంటుందని విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ విశ్వనాథుల పుష్పగిరి తెలియజేశారు.అనంతరం మఖన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి విశ్వకర్మ కుటుంబాలతో కలిసి పెరిగిన వాడినని, వారి సమస్యలు మూలం నుంచి తెలుసని, బాల్యంలో కొలిమి చుట్టూ, వడ్లలోల్లదాటి చుట్టు ఆడుకున్న రోజుల్ని మర్చిపోలేనని, నిత్యం పట్టెడపై బంగారం సాన పెడుతున్న శబ్దం ఇంకా చెవుల్లోనే మారుమోగుతుందని, అలా ఒక వెలుగు వెలిగిన విశ్వబ్రాహ్మణ జాతి నేడు కార్పొరేటీకరణతో కునారిల్లిపోతున్నదని, ఆ ఆవేదనతోనే విశ్వబ్రాహ్మణుల గురించి మాట్లాడానని తెలిపారు. సభానంతరం ముఖ్యమంత్రిగారితో మాట్లాడానని, వారు ఈ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ దైవజ్ఞ పరమేష్ గురూజీ, గజ్జెల శ్రీనివాస్ చారి, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండోజు ప్రవీణ్ కుమార్, గంగా భవాని, యువజన విభాగం అధ్యక్షులు మునిగంటి త్రినాథ్ చారి, అందోజు గణేష్ చారి, నిర్మల్ జిల్లా కన్వీనర్ దోనోజు అభిలాష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

## ఎస్పై అనిల్ కుమార్..



**గంభీరావుపేట డిసెంబర్ 30 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముందస్తు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్సై అనిల్ కుమార్ తెలుపుతూ నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని కొన్ని సూచనలు చేశారు డిసెంబర్ 31 న్యూ ఇయర్ జిల్లా వ్యాప్తంగా డీ జే లు నిషేధం నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని , మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని వేగంగా నడుపుతే కేసులు నమోదు చేస్తామని జైలు శిక్ష విధించబడును ఇల్లు ప్రైవేట్ ఆస్తులపై వీధిదీపాలపై రాళ్లు వేయడం అద్దాలు పగలగొట్టడం మహిళలపై ఇబ్బంది పెట్టిన అసభ్యంగా ప్రవర్తించిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని , బైక్ రేసింగ్ త్రిబుల్ రైడింగ్ నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు న్యూ ఇయర్ వేడుకల్లో నిషేధిక డ్రగ్స్ గంజాయి వంటి మత్తుప్రదార్థాలు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని మద్యం దుకాణాలు నిర్ణీత సమయంలో బంద్ చేయాలని మైనార్లు మద్యం అమ్మ కూడదని సూచించారు బహిరంగ ప్రదేశాలు ప్రభుత్వ స్థలాల్లో మద్యం విక్రయిస్తే కేసులు చేస్తామని మైనర్ వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఇవన్నీ ఉల్లంగించినట్టుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే 100 నెంబర్కు సమాచారం ఇవ్వాలని తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతా యని తెలిపారు, నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.



# ముస్తఫా నగర్ లో రేపటి నుండి హజరత్ మీరా శే ఖాద్రి హల్లై దర్గా ఉర్సు ఉత్సవాలు..

## చుట్టుపక్క జిల్లాల నుండి ప్రజలు హాజరు..

**గంభీరావుపేట డిసెంబర్ 30 (జనంసాక్షి)**

గంభీరావుపేట మండలంలోని ముస్తఫా నగర్ గ్రామంలో దర్గా ఉరుసు ఉత్సవాలు రేపటినుండి మొదలవుతాయని దర్గా పూజారి అబ్దుల్ రహీం అండ్ బ్రదర్స్ తెలియజేశారు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అమిద్ దర్శించుకుని వారు మాట్లాడుతూ31రోజున మధ్యాహ్నం 4 గంటలకు అబ్దుల్ రహీం అండ్ బ్రదర్స్ పూజారి ఇంటి నుండి గంధం వీధుల గుండా ఊరేగింపుతో దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అన్నారు అనంతరం జనవరి ఒకటి1 రోజున ఉర్సు ఉత్సవాలు వివిధ జిల్లాల కరీంనగర్ కామారెడ్డి నిజాంబాద్ హైదరాబాద్ మెదక్ సిద్దిపేట సిరిసిల్ల. పరిసర ప్రాంతాల నుండి మండలాల నుండి భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అనంతరం దాతల సహకారంతోనిర్వాహకులు పూజారి అబ్దుల్ రహీం అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.



# శ్రీ సత్యనారాయణ స్వామి వస్త్రములు ఆలయమునకు వితరణ

**రాయికల్ డిసెంబర్ 30 (జనంసాక్షి ):** రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో మంగళవారం రోజున శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీవారు భక్తులందరికీ ఉత్తర ద్వార దర్శనం భాగ్యం కల్పించారు. ఆలయ అర్చకులు సుధీర్ ప్రత్యేక అర్చనలు అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మోర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు స్వామివారికి శ్రీ సత్యనారాయణ స్వామి వస్త్రము ఆలయమునకు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం భక్తులందరూ స్వామివారిని సేవించు కొని వారి అనుగ్రహం పొందడం జరిగిందని, ఆయన అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులు జగిత్యాల వైద్యులు డాక్టర్ నాగరాజు, కనకదుర్గ , డాక్టర్ రామేశ్వరి స్థానిక ఆలయ చైర్మన్ అరుణ ఆలయ అర్చకులు సుధీర్ మోర గణేష్ మోర శివకుమార్ నాగభూషణం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ.1లో నిర్మాణాత్మక సమావేశం

పవర్ హౌజ్ కాలనీ లలో యాజమాన్యం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ లు వాటర్ ట్యాంక్ లలో సరిపడా నీరు లేక అవి పని చేయడం లేదు. దీని వల్ల కార్మిక కుటుంబాలు త్రాగు నీరు కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనుక వాటర్ ప్లాంట్ లను రిపేర్ చేయించి, ప్లాంట్ ల వద్ద బోర్ వెల్స్ వేయించి నిరంతరం వాటర్ ట్యాంక్ లలో నీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.జిడికె 11వ ఇంక్లైన్ లో ఉన్న క్యాంటీన్ బిల్డింగ్ కు అవసరమైన మరమ్మతులు చేపట్టాలి.జిడికె 1వ ఇంక్లైన్ లో వెల్డర్ కు హెల్పర్ ను ఏర్పాటు చేయాలి.సి.ఎస్.పి వన్ లో దస్టు కంట్రోల్ కోసం గ్రీన్ క్లాత్ ఏర్పాటు చేసి వాటర్ స్ప్రే చేయాలి.ఓసిపి 5 లో కార్మికుల కు లెదర్ బూట్లు ఇవ్వక ఆరు నెలలు అవుతోంది. కనుక వెంటనే అందరికీ లెదర్ బూట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. సెక్టార్ 1 మరియు 2 ఏరియా లలో ఎస్సీ-2, అ, ఎన్ సి టైపు క్వార్టర్ ల ఖాళీగా ఉన్నాయి. వీటిని క్యాటగిరి 3,4 5లో ఉన్న కార్మికులకు అర్హత కల్పించాలి.జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో కార్మికుల కు క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కోసం సరైన విధంగా సౌకర్యం లేదు, అదేవిధంగా ఇల్లందు గెస్ట్ హౌస్ లో కూడా క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కోసం సరైన విధంగా సౌకర్యం కల్పించాలి. సెక్టార్ 1 మరియు 2 ఏరియా లలో సి-2, ఎస్. సి-2, డి టైప్ క్వార్టర్ లో ఫ్లోరింగ్ ను టైల్స్ తో తిరిగి చేయించాలి. చాలా క్వార్టర్ లో ఫ్లోరింగ్ చెడిపోయింది. ఎస్.సి - 2 టైప్ క్వార్టర్ లో నీటి ట్యాంకులను విడివిడిగా ఏర్పాటు చేయాలి. కామన్ గా ఉండడం వలన నీటి కొరత ఏర్పడి ఇబ్బందులు ఎదుర్కొంటునారు.ఈ కార్యక్రమంలో యల్ రమేష్, ఒసి5 ప్రాజెక్ట్ ఆఫీసర్, ఏజెంట్- రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎజియం ఐఇడి ఆంజనేయులు , డాక్టర్.పద్మ , అధికారులు జితేందర్ సింగ్, కేడియం వరప్రసాద్, డివైపిఎం. నాగుల వేణు, సీనియర్ పివోలు శ్రావణ్ కుమార్ , హనుమంతరావు వీరారెడ్డి , నారాయణమూర్తి డీజీఎం ( సిఎస్పి) ఏఐటియుసి నాయకులు ×అరెల్లి పోశం, రంగు శ్రీను, మదన మహేష్, వెంకట రెడ్డి, సిద్దమల్ల రాజు, విజయ లక్ష్మి, మల్లిఖార్జున్× తదితరులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ కు 'ఎడ్ల'నామినేషన్ దాఖలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**

జనవరి 30 న జరగనున్న తెలంగాణా బార్ కౌన్సిల్ ఎన్నికలకు విలేజ్ రామగుండం కు చెందిన గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యులు ,హై కోర్ట్ న్యాయవాది ఎడ్ల రవికుమార్ మంగళవారం తన నామినేషన్ దాఖలు చేశారు.ఈ మేరకు తన నామినేషన్ ను తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యదర్శి వి.నాగలక్ష్మి కి తన నామినేషన్ తన మద్దతు దారులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. రానున్న ఎన్నికల్లో న్యాయవాదులంతా నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఎడ్ల రవికుమార్ హై కోర్ట్ ఏజీపీ గా,కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యునిగా పనిచేసారు.



## కూరగాయల మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాలి..

❍ మార్కెట్ ను ప్రారంభించిన సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్.. ❍ కొండాపూర్ గాంధీ చౌరస్తాలో సెంట్రల్ లైటింగ్ పునప్రారంభం..



**చిగురుమామిడి డిసెంబర్30 (జనంసాక్షి):** మండలంలోని కొండాపూర్ గ్రామంలో ప్రారంభించిన కూరగాయల మార్కెట్ ను గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్ తెలిపారు. మంగళవారం గాంధీ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కూరగాయల మార్కెట్ ను సర్పంచ్ మార్కరాజు కుమార్ గౌడ్ ఉపసర్పంచ్,వార్డు సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజకుమార్ మాట్లాడుతూ కూరగాయల కోసం నిత్యం హుస్నాబాద్ కు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని, దీంతో విలువైన సమయంతోపాటు డబ్బులు వృధా అవుతున్నాయని చెప్పారు.మండలంలోని పలు గ్రామాల నుండి రైతులు ఎంతో ఉత్సాహం తో వారు పండించిన కూరగాయ లతో వస్తున్నారని వారికి అండగా నిలవాల్సిన బాధ్యతగ్రామస్తులపై ఉందన్నారు.ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో కూరగాయల మార్కెట్ను పాలకవర్గం సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ వివరించారు. ప్రతి మంగళవారం కొండాపూర్ గ్రామంలో కూరగాయల మార్కెట్ నడుస్తుందని తెలిపారు.గాంధీ చౌరస్తా లో సెంట్రల్ లైటింగ్ ను సర్పంచ్ పున ప్రారంభించటంతో చౌరస్తాలో వెలుగులు విరజిమ్ముతున్నాయి.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్, వార్డు సభ్యులు గుడాల ఉమా శ్రీనివాస్,కనగండ్ల సునీల్,శనిగరం రాజయ్య,బింగి మాధవి గణేష్, రెడ్డి అయిలయ్య, బుర్ర తిరుపతి,పైడిపల్లి సుగుణ, గ్రామ ప్రజలు నారగోని శ్రీనివాస్, తోడేటి శ్రీనివాస్,బింగి వెంకటేష్, గంట వెంకటి,బింగి గణేష్ ,కనగండ్ల లింగయ్య,తౌటు సత్తయ్య, బత్తుల రాజు,కనగండ్ల అజయ్,రెడ్డి రమేష్,చీకట్ల అజిత్,మావురపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ మనుగడను అడ్డుకునే విధంగా కుట్రలకు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య**




**యైటింక్లయిన్ కాలని డిసెంబర్ 30 (జనంసాక్షి):** సింగరేణి సంస్థ మనుగడను అడ్డుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. మంగళవారం ఆర్జీ-2 ఏరియా వీకేపీ గని ఆవరణలో ఏర్పాటు చేసి గేట్ మీటింగులో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఉన్న నవరత్న సంస్థలలో సింగరేణి సంస్థ, ప్రభుత్వ రంగ సంస్థగా 136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ మనుగడపై రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలకు, గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరించే పద్ధతిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసినారు. బిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయడానికి శ్రీకారం చుట్టిందన్నారు. జెన్కో పేరుతో ప్రైవేట్ సంస్థలకు మణుగూరు పీకే ఓసీ-2,డిప్ ఎక్స్ టెన్షన్ బొగ్గు గనులను అప్పగించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్ను జెన్కో పేరుతో ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల సింగరేణికి వేలకోట్లు రూపాయలు ఆర్థిక నష్టం వాటిల్లిన విషయం కార్మికులకు తెలిసిందేనని గుర్తు చేశారు. గత ప్రభుత్వం కావాలని సింగరేణిని వేలంపాటల నుంచి దూరం పెట్టిందని విమర్శిస్తూ, సింగరేణికి వేలంపాటలలో పాల్గొనే అనుమతి ఇస్తామని స్పష్టంగా ప్రకటించారని, ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘం, ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య కార్మిక సంఘం, సీఎంఓఎఐ అధికారుల సంఘం, సింగరేణి యాజమాన్యం హైదరాబాద్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో కూడా వేలంపాట ద్వారానే బొగ్గు గనులు సాధిస్తే సింగరేణి సంస్థ మనుగడ, ప్రగతి కొనసాగుతుందని తెలిపారు. స్పష్టమైన ప్రకటనలు, అభిప్రాయాలు ఉన్నప్పటికీ, ఇప్పుడు మళ్లీ సింగరేణిని పక్కన పెట్టి జెన్కో ద్వారా ప్రైవేటు సంస్థలకు బొగ్గు బ్లాక్ అప్పగించాలనే కుట్రపూరిత నిర్ణయాన్ని ద్వంద్వ వైఖరిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మణుగూరు పీకే ఓసి ఎక్స్‌టెన్షన్ బొగ్గు బ్లాక్ను సింగరేణి సంస్థకు వేలంపాట ద్వారా కేటాయించేందుకు వెంటనే అనుమతి మంజూరు చేయాలని, జెన్కో సంస్థను వేలంపాటలో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. బిఎంఎస్ యూనియన్‌లోకి భారీగా చేరడంతో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ గేట్ సమావేశంలో నాయకులు యతిపతి సారంగపాణి, వద్దేపల్లి కుమారస్వామి,, గట్టు శ్రీనివాస్,యాదగిరి నరేష్, అబ్బోజ్ శివాజీ, కొమ్ము శ్రీనివాస్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉద్యోగులకు ఉత్తర్వులు అందజేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్



**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 30 (జనంసాక్షి)** పదోన్నతి పొందిన సింగరేణి ఉద్యోగులకు ఉత్తర్వులు ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ విపాంటింగ్ అందజేశారు. మంగళవారం ఓసీపీ-1 పీఓ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా జనవరి 2026 నాటికి అర్హత కలిగిన ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఓసీ-1లో మొత్తం 38 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉండగా, వారందరికీ పీఓ ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి నెలలో సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ అందచేస్తున్నామని, ఎనిమిది సంవత్సరాల సర్వీస్ సర్వీస్‌కు సంబంధించిన పదోన్నతులు అందజేయడం జరిగిందన్నారు. అలాగే వీరికి రావాల్సిన ప్రయోజనాలు జనవరి నెల జీతం నుంచి అందుతాయని, ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలని, తమ విధులందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, అలాగే రక్షణ ను దృష్టి లో ఉంచుకొని పని చేస్తూ సంస్థ కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎస్ఎల్పీ పదోన్నతులు అందుకున్న ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ భాస్కర్, కాలరి మేనేజర్ రావుల పాపయ్య, కాలరీ ఇంజనీర్ నజీర్ అహ్మద్, ఇంచార్జ్ బేస్ వర్క్‌షాప్ సత్యనారాయణ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయిస్వరూప్ గుర్తింపు సంఘం ప్రతినిధి డి.తిరుపతి రావు, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి గద్దం తిరుపతియాదవ్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

### - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**పెద్దపల్లి,డిసెంబర్ 30(జనంసాక్షి) :**

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితుడు ఇందారపు విజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన ఇందారపు విజయ్ ఇంట్లోఅగ్నిప్రమాదం జరిగి పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఆ ఇంటిని సందర్శించి పరిశీలించిన ఆయన విజయ్ కుటుంబాన్ని పరామర్శించారు. అగ్నిప్రమాదంలో ఇంట్లోని వస్తువులు, బట్టలు, నగదు, నగలు సర్వం కోల్పోయాడని, ప్రభుత్వం, అధికారులు తగిన సాయం అందించాలని అన్నారు.





# పిఆర్టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ

**రాయికల్ డిసెంబర్ 30(జనంసాక్షి):** టిఆర్టియు టిఎస్ రాయికల్ మండల శాఖ క్యాలెండర్ ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మంగళవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి. వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీర్టీయు టీఎస్ మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యక్షులు చెట్పల్లి బాపురావు,కార్యదర్శి సిలివేరి రమేష్, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం,ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం గట్టు రమేష్ నర్సయ్య, శివానందం, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో "స్నేహిత" కార్యక్రమం



**శంకరపట్నం డిసెంబర్ 30 (జనంసాక్షి):** శంకరపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు "స్నేహిత?2" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య అధికారి డా.వెంకటరమణ, డిప్యూటీ జిల్లా వైద్య అధికారి డా.చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం, ఆరోగ్య సూత్రాలను అనుసరించడం, సెల్‌ఫోన్ల వల్ల కలిగే దుష్ప్రభావాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా ఆడపిల్లలు గుడ్ టచ్ ? బ్యాడ్ టచ్ అంశంపై కచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. స్నేహిత కార్యక్రమాల వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు, అందుతున్న ఫలితాలను వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కే. ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల జిల్లాస్థాయి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు పిల్లల హక్కులు, ముఖ్యమైన చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనకు వ్యతిరేకంగా విద్యార్థులతో మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.శ్రావణ్ కుమార్, సూపర్వైజర్ అనిల్, భాస్కర్, స్నేహిత ఇన్‌చార్జి నాగమణి, కవిత, అరుణ, రాజు, శివశంకర్, మహేందర్, సంధ్య, నరేష్, శంకర్, సంపత్, పీఈటీ వాసుదేవ్, ఏఎన్ఎం శ్రీవాణి, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మేకల సరిత జ్ఞాపకార్థం బెడ్ షీట్స్ పంపిణీ..

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం కార్పొరేషన్ పరిధి జనగామ గ్రామానికి చెందిన మేకల సరిత మూడవ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం పండ్లు , స్వీట్స్ , బెడ్ షీట్స్ పంపిణీ చేశారు.మేకల సరిత 3వ వర్ధంతి జ్ఞాపకార్థంగా తల్లిదండ్రులు మేకల రాజలింగు నర్సమ్మ , కుటుంబ సభ్యులు బెడ్‌షీట్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.



# విద్యోదయ విద్యాసంస్థలలో ఎస్ ఎల్ సి (విద్యార్థి నేతృత్వ సదస్సు)కార్యక్రమం..

**○పాఠశాల కరస్పాండెంట్ యేబూషి ఆర్యన్ కౌశిక్..**



**జమ్మికుంట, డిసెంబర్ 30 (జనంసాక్షి):** జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థలలోని హాస్టల్ క్యాంపస్ లో మంగళవారం స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యేభూషి జ్యోతి,పాఠశాల కరస్పాండెంట్ యేభూషి ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి యేభూషి మహాలక్ష్మీ విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తెలుగు,హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ ప్రాజెక్ట్ ల ప్రదర్శనలను నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ యేబూషి ఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థుల ప్రాజెక్ట ప్రదర్శన ఎస్ ఎల్ సి (విద్యార్థి నేతృత్వ సదస్సు) అంటే విద్యార్థులు తమ చదువుతో పాటు శాస్త్ర సాంకేతిక విజ్ఞాన పురోగతిని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు స్వయంగా వివరించే కార్యక్రమం అన్నారు. ఇందులో విద్యార్థులు తమ అభ్యాసానికి బాధ్యత వహించి తమ పనిని ప్రదర్శిసూ ప్రజ్ఞాపాటవాలను పెంచుకున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకోవడం చాల సంతోషకరం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు మా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఎప్పుడు ముందు ఉంటారని అలాగే ఉండాలని కోరుకుంటున్నా నని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యేభూషి జ్యోతి,పాఠశాల కరస్పాండెంట్ యేభూషి ఆర్యన్ కౌశిక్,అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి యేభూషి మహాలక్ష్మీ, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ప్రముఖులు,తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# ఏకగ్రీవంగా వీణవంక మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా గెల్లు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా జడల శ్రీకాంత్



**వీణవంక డిసెంబర్ 30 (జనంసాక్షి)** వీణవంక మండలంలో గ్రామ పాలనను మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటు చేసుకుంది.మండలంలోని అన్ని గ్రామ సర్పంచ్‌ల ఏకగ్రీవ సమ్మతితో వీణవంక మండల సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.వీణవంక మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా లస్మక్కపల్లి గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను,ప్రధాన కార్యదర్శిగా హిమ్మత్‌నగర్ గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ ను మండల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కేంద్రంలో నిర్వహించిన ఈ సమావేశానికి వీణవంక మండలానికి చెందిన మొత్తం16 మంది సర్పంచ్‌లు మండల సర్పంచ్ల ఫోరం ఎన్నికకు సర్పంచులు హాజరయ్యారు. గ్రామాల అభివృద్ధి, పంచాయతీ వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలు,ప్రభుత్వ శాఖలతో సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించిన అనంతరం సర్పంచ్‌ల ఫోరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.మండల సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవికి గెల్లు శ్రీనివాస్ పేరు ప్రతిపాదించగా,అందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలపడంతో ఆయన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా జడల శ్రీకాంత్ ను కూడా సర్వసమ్మతితో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండలంలోని సర్పంచ్‌లందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్‌ల ఫోరం అనేది కేవలం పదవుల కోసం కాకుండా, గ్రామాల సమస్యలను సమిష్టిగా పరిష్కరించేందుకు ఒక బలమైన వేదికగా మారాలని తన ఆకాంక్ష అని అన్నారు.మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే సర్పంచ్‌ల ఐక్యత అత్యంత అవసరమని, ఐక్యతను కాపాడుకుంటూ ముందుకు నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన బిల్లుల సమస్యలు,నిధుల విడుదలలో జాప్యం,అభివృద్ధి పనులకు సంబంధించిన అనుమతులు, అధికారుల నిర్లక్ష్యం వంటి అంశాలు చాలా కాలంగా సర్పంచ్‌లను వేధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ ఫోరం ద్వారా సమగ్రంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం సాధించేందుకు తన వంతు పూర్తి బాధ్యతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.పంచాయతీ బిల్లులు కానివ్వండి,ఊరికి సంబంధించిన మౌలిక సదుపాయాల సమస్యలు కానివ్వండి ప్రతి అంశాన్ని పట్టుదలతో పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జడల శ్రీకాంత్ మాట్లాడుతూ,అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌కు పూర్తి సహకారం అందిస్తూ,ఫోరం కార్యకలాపాలను క్రమబద్ధంగా నడిపిస్తానని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామ సర్పంచ్ సమస్య తన సమస్యగా భావించి పనిచేస్తానని, ఫోరాన్ని మరింత క్రియాశీలకంగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు.సర్పంచ్‌ల మధ్య సమాచార లోపం లేకుండా,ప్రతి సమస్యను సమయానుకూలంగా చర్చించి పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని చెప్పారు. సమావేశంలో పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ,గెల్లు శ్రీనివాస్ నాయకత్వంలో సర్పంచ్‌ల ఫోరం మరింత బలంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆయనకు గ్రామ పాలనపై మంచి అవగాహన ఉందని, సమస్యల పరిష్కారంలో చొరవ చూపే వ్యక్తిత్వం ఉందని కొనియాడారు.ఫోరం ద్వారా ప్రభుత్వ శాఖలతో సమన్వయం మెరుగుపడి, గ్రామాల అభివృద్ధికి మరింత వేగం వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ ఏకగ్రీవ ఎన్నికతో వీణవంక మండలంలో సర్పంచ్‌ల మధ్య ఐక్యత మరింత బలపడినట్లు కనిపిస్తోంది. గ్రామాల అభివృద్ధి,ప్రజల సమస్యల పరిష్కారం, పంచాయతీ వ్యవస్థను పటిష్టం చేయడమే లక్ష్యంగా సర్పంచ్‌ల ఫోరం ముందుకు సాగుతుందని మండల వాసులు ఆశిస్తున్నారు.గెల్లు శ్రీనివాస్ అధ్యక్షతన,జడల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ,వీణవంక మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారనే నమ్మకం సర్పంచ్‌లతోపాటు ప్రజల్లో కూడా వ్యక్తమవుతోంది అన్నారు.అలాగే ఏకగ్రీవంగా ఎన్నికైన మండల సర్పంచుల ఫోరం నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.వారి వెంట మండల సీనియర్ నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్, చిన్నాల ఐలయ్య యాదవ్, మేకల ఎల్లారెడ్డి, మేక వీరయ్య ఆయా గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నట్టల నివారణ మందుల పంపిణీ

**కమ్మర్పల్లి30డిసెంబరు(జనంసాక్షి)**
మండలంలోని కోనాపూర్,కేసి తాండ గ్రామాల్లో మంగళవారం రోజున పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మరియు మేకలకు నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమని గ్రామ సర్పంచ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రావు మాట్లాడుతూ గొర్రెలు మరియు మేకలకు సకాలంలో నట్టల నివారణ మందులు వేసుకోవాలి అని సూచించారు.ప్రతి నాలుగు నెలలకోసారి తప్పకుండా నట్టల నివారణ మందులు వేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో3314 గొర్రెలకు 946 మేకలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని తెలిపారు.గొర్రెలకు మేకలకు ఏవైనా సమస్యలు ఉంటే సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ప్రవీణ్ రెడ్డి ఎల్ ఎస్ ఎ,స్వరన్ గోపాలమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి

### సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి

ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికలు రూపొందించుకోవాలని విద్యార్థులు, యువతకు ఆమె సూచించారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించిన నాయకులు

**ఎడపల్లి, డిసెంబర్ 30 ( జనంసాక్షి ) :**
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారుడు పి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎడపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఆద్యక్షులు పులి శ్రీనివాస్ సహకారంతో మంగళవారం ఎడపల్లి మండలం అంబం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించారు. గ్రామానికి చెందిన సున్నపు ఒడ్డెన్న, ఉడుమ్మ భూదేవి, అల్లం ఎల్లప్ప, కంకెల్లి శ్రీలేఖ ఇండ్లకు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు కొండేంగల కాకయ్య (ఉప సర్పంచ్), కంకెల్లి గంగాధర్, గొనె భూమయ్య, మల్లెపూల లింగయ్య, నీరడి పరశురాం, మేరుగు సంతోష్ (వార్డ్ నెంబర్) తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 4 లారీలు పట్టివేత



**కథలాపూర్, డిసెంబర్ 29,(జనంసాక్షి)**
కథలాపూర్ మండల పరిధిలోని నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 2 లారీలు 2 టిప్పర్ల ను పట్టుకున్న పోలీసులు పట్టుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపినారు.



## దేవాలయాల్లో వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజ మహోత్సవంలో పాలుగోన్న భక్తులు

**కథలాపూర్ డిసెంబర్ 30(జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని పలు గ్రామాలలో కథలాపూర్, తాండ్రయాల వెంకటేశ్వర స్వామి ఆలయాలలో భక్తులు పూజ కార్యక్రమం లో పాలుగొని ఉత్తర ద్వారా దర్శనం చేసుకోవడం జరిగింది. మరియు దూలూరు గ్రామంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ధర్మకర్త డాక్టర్ లక్ష్మీనారాయణ ఆండాలు ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎస్సై నవీన్ కుమార్, గ్రామ సర్పంచ్ ఎండి రజియా బేగం అజీమ్ మరియు గుండారం గంగాధర్, నరెడ్ల రవి వేగ్యరపు శ్రీహరి మేడిపల్లి రాజారెడ్డి బద్దం కృష్ణారెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండలం లో డిసెంబర్ 31 రాత్రి పలుచోట్ల డ్రంక్ డ్రైవ్ తనిఖీలు ఎస్సై గణేష్



**ముస్తాబాద్ డిసెంబర్ 30 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల ఎస్సై గణేష్ మాట్లాడుతూ, డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది చిన్న తప్పు కాదని, అది ఇతరుల ప్రాణాలతో ఆడుకునే ప్రమాదకరమైన నేరమని పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు అనాధలవుతున్నాయని, అలాంటి ఘటనలను అడ్డుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే ఈ విషయంలో ఎవరి మాటలు వినేది లేదని ఇలాంటి విషయాలలో ఎవరు అయిన మద్యలో వచ్చి మా యొక్క సమయాన్ని వృథా చేయడం మంచిది కాదని ,కాబట్టి నూతన సంవత్సరం అనేది అందరూ కలసి సంతోషంగా మీయొక్క కుటుంబం తో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అన్నారు. డిసెంబర్ 31 రోజున రేపు డీజే లు పెట్టడం,బాణాసంచ పేల్చడం నిషేధం , పోలీసు యాక్ట్ అమల్లో ఉంది కాబట్టి ఎవరు కూడా బహిరంగంగా నూతన సంవత్సర వేడుకలు కార్యక్రమాలు నిర్వహించారాదు . ఒక వేళ ఏదైనా కార్యక్రమాలు చేయాలనుకునే వారు ముందస్తుగా సంబంధిత అధికారుల వద్ద అనుమతి తీసుకోవాలని అలాగే మద్యం మత్తులో ఉండి గొడవలు కొట్లాటలు పెట్టుకోవద్దని మండలములో ప్రత్యేకంగా పెట్రోలింగ్ చెయ్యడం జరుగుతుంది కాబట్టి మండలములో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండి మా పోలీసులకు సహకరించాలని 'కోరుతూ మండల ప్రజలకు ఎస్సై గణేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు మండల ప్రజలకు ప్రజా ప్రతినిధులకు పత్రిక విలేకరులకు తెలిపారు.

## రైతుల కోసం వేసిన రోడ్డు పై కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు , దుష్ప్రచారం

**అనిల్ తన రాజకీయాల కోసం అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదు..**

**వాస్తవాలను జిల్లా అధికారులకు తెలియజేశాం .. తప్పుడు ఫిర్యాదు ను అనిల్ వెంటనే వెనక్కి తీసుకోవాలి..**

**డిఆర్వోకు వినతి పత్రం సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన నగునూరు రైతులు..**



**కరీంనగర్, డిసెంబర్ 30 (జనంసాక్షి) :**
నగునూరు గ్రామంలో రైతుల రవాణా, రాకపోకల అవసరాల కోసం రోడ్డును నిర్మించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక రైతులందరూ కలసి వినతి పత్రం సమర్పిస్తే, ఈజీఎస్ ద్వారా రోడ్డు నిర్మాణం చేయించారని , రైతులకు ఉపయోగపడే రహదారి విషయంలో కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేసి, దుష్ప్రచారం చేయడం సరికాదని, అనిల్ చేసిన అసత్య ఫిర్యాదును వెంటనే వెనక్కి తీసుకోవాలని నగునూరు రైతులు డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ పై ఆరోపణలు చేసి, ప్రజావాణిలో కోలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేశారని నగునూరు రైతులు మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు వాస్తవ విషయాన్ని వివరించి, అనిల్ ప్రజావాణిలో తప్పుడు ఫిర్యాదు చేశారని జిల్లా రెవెన్యూ అధికారికి లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నగునూరు రైతులు మీడియాతో మాట్లాడారు. కొలగని అనిల్ తన రాజకీయాల కోసం అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రైతుల మేలు కోసం రహదారి నిర్మాణం చేస్తే కాంగ్రెస్ నేత అనిల్ హర్షించాల్సింది పోయి మాజీ కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఈ రహదారి చుట్టుపక్కల ఉన్న రైతుల ప్రయోజనాలను కోలగని అనిల్ గుర్తించకుండా , కేవలం మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ లక్ష్యంగా తప్పుడు ఫిర్యాదు చేసినట్టు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. నగునూరు రైతుల కు అన్ని విధాల ఉపయోగపడే రహదారి విషయంలో తప్పుడు ఆరోపణలు చేసి ఫిర్యాదు చేసిన కొలగని అనిల్ వెంటనే ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కలెక్టరు కలిసిన రైతులు పెంచాలా సీతారామరాజు, శ్రీనివాసరావు, పురుషోత్తం మల్లేశం, వేల్పుల శ్రీనివాస్, దాసరి భూపతి, మూల కృష్ణ రెడ్డి, యాస్వాడ జగదీష్, ఆ రెల్లి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, పూదారి రమేష్, మురహరి రావు, అలుస సత్యం, రవి, మల్లయ్య తదితర రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్ : మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి.

**మేడిపల్లి,డిసెంబర్ 30 (జనంసాక్షి):**
జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండల కేంద్రంలో తేది 24.12.2025 రోజున అర్ధరాత్రి మహాలక్ష్మి మొబైల్ షాప్ లో 9 సెల్ ఫోన్లు మరియు తేది 27.12.2025 రోజున అర్ధరాత్రి కోరుట్ల పట్టణంలోని హాజీపూర్ లో ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేసిన నలుగురు వ్యక్తులు




1.పడాల దినేష్, 25 సం: పొలాస గ్రామం,
2.అర్షద్ ఖాన్,29 సం: కోరుట్ల పట్టణం,
3.పిట్టలఅరవింద్,22 సం:చందుర్తి మండలం,
4.జగదీశ్వర్,24సం: నిజామాబాద్ పట్టణం,

లను ఈరోజు మేడిపల్లి గ్రామ శివారులో పట్టుకొని, నిందితుల నుంచి 9 కొత్త సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిల్లు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది అని నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్స్ పురుషోత్తం, నాగరాజులను మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, కోరుట్ల సీఐ సురేష్ బాబు మరియు మెట్పల్లి డిఎస్పి రాములు గార్లు అభినందించారు. మేడిపల్లి ఎస్ఐ మాట్లాడుతూ నిందితులను గుర్తించడంలో సీసీటీవీ కెమెరాలు కూడా ఎంతో ఉపయోగపడ్డాయని, అందుకే ప్రతి ఒక్కరు సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజల్ని కోరారు.

# నూతన సంవత్సరం ఆనందంగా మొదలవ్వాలి

## ◆నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు.. ◆రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు..

**రాయికల్ డిసెంబర్ 30 (జనంసాక్షి):** వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించం. మండల పరిదిలో పోలీస్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా... జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రాయికల్ పోలీసు యంత్రాంగం పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు తెలిపారు. పిల్లలు, పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ, నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు" అని పేర్కొన్నారు.నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి మండల పరిదిలో పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్‌తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రాయికల్ పోలీసు వారి సూచనలు, నిబంధనలు..**

1. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు ప్రజ జీవనానికి భంగం కలిగించే విదంగా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.
2. టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం.
3. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది.
4. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.
5. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.
6. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
7. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.
8. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.
9. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి




వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.
10. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి.

పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ శాఖ కు ప్రజ సహకరించాలని కోరారు. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రామాభివృద్ధికి సహకారం అందించాలి

## ◆ ఆర్జీ 3 జీఎంను సన్మానించిన రచ్చపల్లి పాలకవర్గం

**మంథని, (జనంసాక్షి) :** తమ గ్రామాభివృద్ధికి సింగరేణి సంస్థ ద్వారా సంపూర్ణ సహకారం అందించాలని రచ్చపల్లి గ్రామసర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్ ఆర్జీ 3 జీఎం సుధాకర్‌ను కోరారు. మంగళవారం ఆర్జీ 3 జీఎం సుధాకర్, ఓసీపీ 2 పీఓ రాజశేఖర్‌లను రచ్చపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ సమస్యలను జీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఆనాడు సింగరేణి సంస్థ కోసం తాము సర్వం ధారపోశామని, తమకు ఏర్పాటు చేసిన ఆర్అండ్ ఆర్ కాలనీలో పలు సమస్యలు ఉన్నాయన్నారు. సూరయ్యపల్లి నుండి రచ్చ పల్లి ఆర్అండ్ఆర్ కాలనీ వెళ్ళటానికి సరైన రోడ్డు వసతి లేదని, నిత్యం రాకపోకలు సాగించే ఈ రహదారి పూర్తిగా గుంతలమయమై ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ రహదారికి డబుల్ రోడ్డు మంజూరీ చేయాలని, అలాగే కమ్యూనిటీ హాల్ లో డిన్నర్ హాల్ మంజూరు చేయాలని కోరుతూ జీఎంకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం సృజన సదానందం, వార్డ్ మెంబెర్ గుర్రాల స్వప్న రాంమూర్తి. సింగనవే న కీర్తన కుమార్. జాగిరి భూమేష్. మాజీ వార్డ్ మెంబెర్ కొల్లూరి భాగ్య నాగరాజు. ఆశాడాపు సాయి తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష అంటరాని తనం నిర్మూలించాలి

## సర్పంచ్ అముల పెద్ద శ్రీనివాస్



**రామగుండం, జనంసాక్షి** సమాజంలో కుల వివక్ష. అంటరాని తనం నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పెద్దంపేట గ్రామ సర్పంచ్ ఆముల పెద్ద శ్రీనివాస్ అన్నారు. అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని సుభాష్ నగర్ లో. మంగళవారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. పౌర హక్కులపై ప్రజలకు అవగాహన ఉండాలని. పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో మెలగాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు మాడుగుల శంకరమ్మ. కండె రాహుల్. ఆర్ ఐ శ్రీమాన్. బుషిపాక సంతోష్. బుషిపాక రాజు.బండి మహేష్.బుషిపాక. బండి శ్రీనివాస్ సాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిజెపి నేత ఉడుత కుమార్

వీణవంక డిసెంబర్ 30 (జనం సాక్షి)

వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మిడిదొడ్డి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న ఇదే గ్రామానికి చెందిన మండల బిజెపి నేత ఉడుత కుమార్ మంగళ వారం మృతుని ఇంటికెళ్ళి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఉడుత కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.వారి వెంట మిడి దొడ్డి రవి,కిష్టయ్య, తోపాటు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తండ్రి మరణంలోనూ మానవత్వాన్ని చాటిన జర్నలిస్టు సోదరులు..



**గోదావరిఖని, జనంసాక్షి:** జర్నలిస్టులైన మామిడి కుమార స్వామి, మామిడి సత్యనారాయణ సోదరులు మహత్తర మానవత్వానికి నిలువెత్తు ప్రతీకలుగా నిలిచారు. కన్నీళ్ల మధ్యనే కన్నుల వెలుగును పంచే సంకల్పంతో ముందుకు వచ్చిన వారు, సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తమ తండ్రి రాయలింగు(72) నేత్రాలను మంగళవారం దానం చేశారు. గోదావరిఖని శాలపల్లి లోని మృతుడి కుమారుడు మామిడి కుమారస్వామి నివాసంలో ఈ నేత్రదాన కార్యక్రమాన్ని సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు ద్వారా విజయవంతంగా నిర్వహించారు. వారి ఈ పవిత్ర నిర్ణయంతో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నిండనుంది. వ్యక్తిగత దుఃఖం లోనూ దానగుణం ఎలా ఉండాలో ఈ సోదరులు సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని పలువురు ప్రశంసించారు. ఇందుకు సహకరించిన మృతుని భార్య లక్ష్మీతోపాటు వారి కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమం లో ఐఎన్టీయూసీ సీనియర్ కార్యదర్శి, ఎంబీసీ మెంబర్ బాబర్ సలీం పాషా, ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ గడ్డం శ్యామ్ కుమార్, కోశాధికారి రాజ్ కుమార్, టీయూడబ్ల్యూజే జిల్లా ఎథిక్స్ కమిటీ కో కన్వీనర్ పందిళ్ళ శ్యామ్ సుందర్, సీనియర్ పాత్రి కేయులు పెద్దపల్లి సత్యం, దుబ్బల శేఖర్, సాగర్, బైరం సతీష్, జక్కం సత్యనారాయణ, డాక్టర్ సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.రహీం, మాజీ కార్పొరేటర్లు వెంగల బాపు పద్మ, కృష్ణవేణి, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షుడు భూమళ్ళ చందర్, డివిజన్ ఇంచార్జీ ఈదునూరి రవి, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసులతోపాటు తదితరులు పాల్గొన్నారు.




# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు

**ఉమ్మడి మేడిపల్లి, డిసెంబర్ 30(జనంసాక్షి )** భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన మహిళకు అత్యవసర సమయంలో రక్తం అవసరం కాగా బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ ను సంప్రదించగా బక్కూరి నరేష్ సూచనా మేరకు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచాడు భీమరం మండల కేంద్రానికి చెందిన పల్లి వంశీ రక్తదానం చేసిన యువకుడు బక్కురి ఫౌండేషన్ చైర్మన్, కుటుంబ సభ్యులు గ్రామస్తులు ,హాస్పిటల్స్ సిబ్బంది అభినందించారు.

# నూతన మున్సిపల్ కమిషనర్ కు సన్మానం



**ఆర్మూర్,డిసెంబర్ 30(జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ నూతన కమిషనర్ గా శ్రావణి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాజీ టౌన్ ప్రెసిడెంట్, సీనియర్ నాయకులు భీమా గౌడ్ మంగళవారం మర్యాదగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ శ్రావణిని శాలువాతో సత్కరించి,హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.11వ వార్డుల్లోని సమస్యలకు పరిష్కారం చేయాలని విన్నవించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదినం ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్ దంపతులు

**పెద్దపల్లి,డిసెంబర్ 30(జనంసాక్షి) :** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని మంగళవారం పెద్దపల్లి కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ అలివేలు మంగ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 4 గంటల నుండే సుప్రభాత సేవతో మొదలుకొని, స్వామి వారి ఆరాధన కార్యక్రమం దేవస్థాన ఆలయ ఆస్థాన అర్చకులు రంగాచార్యుల వేదమంత్రాల పఠనంతో వైభవంగా జరిగింది. అనంతరం జరిగిన స్వామి వారి పల్లకి సేవలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని తమ భక్తి శ్రద్ధలతో స్వామివారిని ఆలయం చుట్టూ ఊరేగించారు. ప్రత్యేక నక్షత్ర హారతి తీసుకొని భక్తులందరూ స్వామివారి ప్రసన్నం చేసుకోవడం జరిగింది. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన ప్రీతికరమైన తీర్థ ప్రసాదాలు భక్తులందరూ స్వీకరించి స్వామివారి సేవలో తరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష సతీసమేతంగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది, ఈ ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిన ఆలయ సంఘంను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ వేణు, అరుణ శ్రీ, ఆలయానికి వచ్చి స్వామి వారి ఆశీస్సులు పొందారు . ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టిఎన్జీఓ అధ్యక్షులు ,మరియు ఆలయ సంఘం చైర్మన్ బొంకూరి శంకర్ దగ్గరుండి పర్యవేక్షించి, స్వామి వారి అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా భక్తులతో పాటు, చుట్టుపక్క గ్రామాల భక్తులు దాదాపు 2000



మంది దర్శించుకున్నట్లు తెలుస్తోంది మరియు ఈ కార్యక్రమంలో ఆలయ సంఘ సలహాదారు ప్రభాకర్తో పాటు ఆలయ సంఘ సభ్యులు సత్యనారాయణ, సందీప్ రెడ్డి, శ్రీకాంత్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్, శ్రీనివాస్, శ్రీనివాస గౌడ్, రాజ్ కుమార్, రాకేష్, ఇతరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తాం

### గోదావరిఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్‌రావు




**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 30 (జనంసాక్షి) :** నూతన సంవత్సర వేడుకలు ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని, ఒకవేళ మద్యం సేవించి బయటికి వచ్చి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని గోదావరిఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్‌రావు ప్రజలకు, యువతకు సూచించారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ..... ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని మైనర్ వాహనాలు నడిపి పట్టుబడితే మైనర్లపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని సూచించారు, పెద్ద శబ్దాలు చేసే సైలెన్సర్లతో వాహనాలు నడిపితే ఆ వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. గుంపులు గుంపులుగా రోడ్లపైకి వచ్చి కేకలు వేస్తూ తిరగవద్దని వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయవద్దని తెలిపారు. ప్రజలు ఇబ్బందులకు గురయ్యేలా డీజేపి పెట్టవద్దని, ప్రజలను భయాందోళనకు గురి చేసేలా (క్రాకర్స్) కాల్చవద్దని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో, గేటెడ్ కమ్యూనిటీలో అనుమతి లేకుండా వేడుకలు నిర్వహించవద్దని తెలిపారు. ముఖ్యంగా రోడ్లపై కేక్ కటింగ్ లాంటివి చేయవద్దని ఇంట్లో ఉండి కుటుంబ సభ్యులతో వేడుకలు నిర్వహించు కోవాలన్నారు. సాయంత్రం నుండి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కూడళ్లలో వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజలు ఏదైనా అభద్రతకు గురైన, ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా 100 కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు.

## రంగంపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళకు అరుదైన ఆపరేషన్ చేసి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది

**పెద్దపల్లి,డిసెంబర్ 30(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం రంగంపల్లి కి చెందిన 35 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రాగా, సదరు మహిళకు స్కానింగ్ చేయగా గర్భ సంచి పక్కన ఉన్న ట్యూబ్ లో ప్రెగ్నెన్సీ ఏర్పడి అది పగిలి పోయి కడుపులో తీవ్రమైన రక్తస్రావం జరిగి పేషెంట్ కి ప్రాణాపాయ స్థితి ఏర్పడింది. వెంటనే స్పందించిన డాక్టర్ శ్రీ నయన, గైనకాలజిస్ట్ సదరు పేషెంట్ కి



అత్యవసరమైన ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్జరీ లో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ నయన, డాక్టర్ రామం మరియు ఓటి సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల క్లిష్టమైన శస్త్ర చికిత్సలు జరుగుతున్నా యి కావున ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోగలరని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## టిటియు జిల్లా అధ్యక్షునిగా కుల్ల రాజేందర్

**పెద్దపల్లి,డిసెంబర్ 30 (జనంసాక్షి) :** తెలంగాణ టీచర్స్ యూనియన్(టిటియు) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ముత్తారం మండలం పోతారం ప్రాథమిక పాఠశాల పనిచేస్తున్న కుల్ల రాజేందర్ ను నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్ష,



ప్రధాన కార్యదర్శులు మునగాల మహిపాల్ రెడ్డి,పొలంపల్లి ఆదర్శన్ రెడ్డి మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా కుల్ల రాజేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని, ప్రభుత్వానికి ఉపాధ్యాయుల గళాన్ని బలంగా వినిపించే విధంగా సంఘాన్ని ముందుకు నడిపిస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం తెలంగాణ టీచర్స్ యూనియన్ కృషి చేస్తుందని ఆయన అన్నారు.అధ్యక్షునిగా తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులు, ఉపాధ్యాయులకు కుల్ల రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.



## పెంచికల్ పేట్ సమ్మక్క-సారలమ్మ గద్దెలు

### సందర్శించిన సింగరేణి (ఆర్ జీ2 )సివిల్ డీజీఎం బాలరాజు

**పెద్దపల్లి,డిసెంబర్ 30(జనంసాక్షి) :** కమాన్ పూర్ మండలం పెంచికల్‌పేట్ గ్రామంలో ఉన్న ప్రసిద్ధ సమ్మక్క%–%సారలమ్మ గద్దెలను రామగుండం ఆర్జి 2 సివిల్ డీజీఎం బాలరాజు మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమం, సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల శ్రేయస్సు కోసం అందరూ బాగుండాలి అని అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన డిజిఎం , భక్తులకు అవసరమైన సౌకర్యాలు, శుభ్రత, మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో చర్చించారు. అవసరమైన చోట సింగరేణి సంస్థ తరఫున సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు వినయ్ సాగర్ , నరేష్ మరియు హరీష్ , స్థానిక ప్రజాప్రతినిధులు పెంచికల్ పేట్ గ్రామ సర్పంచ్ పల్లె మాధవి – నారాయణ యాదవ్ , మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, చింతపట్ల నాగరాజు, కామ శ్రీనివాస్, గ్రామ పెద్దలు సుధాకర్ గౌడ్, మల్లేష్, సురేష్, రాజు పాల్గొన్నారు. డిజిఎం బాలరాజు సందర్శన పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, సింగరేణి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దపల్లి సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా సంపత్ రావు

### - ఉపాధ్యక్షులుగా గోగు రాజయ్య యాదవ్ కొమ్ము సుజాత

**పెద్దపల్లి,డిసెంబర్ 30(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం లోని 30 గ్రామాల సర్పంచ్ లు మంగళవారం పట్టణంలోని ఆర్కే గార్డెన్ లో ఫోరం ఏర్పాటుకు సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. అందులో మెజార్టీ గా 17 గ్రామాల సర్పంచ్ లు మెజార్టీ ఉండగా ఫోరం ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షులుగా సంపత్ రావు, గౌరవ అధ్యక్షులుగా వెలిచాల రాజయ్య గౌడ్ , ఉపాధ్యక్షులుగా గోగు రాజయ్యయాదవ్, కొమ్ము సుజాత, ప్రధాన కార్యదర్శిగా కల్వల తిరుపతి, సంయుక్త కార్యదర్శులుగా కనుకమ్మ , జూపాక శ్వేత, వేల్పుల రమేష్, సోమ కుమార్ లను ఎన్నుకున్నారు. ఫోరం అధ్యక్షులు ఎందుకైనా సంపత్ రావు ను, గోగు రాజయ్యను తురకల మద్దికుంట ఉపసర్పంచ్ ముత్యాల తిరుపతితో పాటు,పలువురు ఘనంగా సన్మానించారు.



## నూతనంగా ఎన్నికైన హరిపురం సర్పంచ్ విజయ నాగరాజు యాదవును సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి,డిసెంబర్ 30(జనంసాక్షి) :** ఓదెల మండలలో హరిపురం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్ మంగళవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిలి వారి నివాసంలో కలిసినారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్ ను మాజీ ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ముప్పు రాకేష్,ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యుల దాసరి మహేందర్,అనిత ఓదెల,పద్మ కైలేషన్, రాజయ్య, బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.



## మహిళలకు ఉచిత సిలిండర్లు పంపిణీ

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 30, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మహిళలకు మంగళవారం ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో దాదాపు 20 మంది లబ్దిదారులకు ఉచిత సిలిండర్లు గ్యాస్ స్టవ్ ఇతర సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. మహిళల ఆరోగ్యం భద్రత ఆర్థిక అభివృద్ధి చేయూత బిజెపి లక్ష్యం అన్నారు. ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గా రెడ్డి, సీనియర్ నాయకులు సల్ల సత్యం రెడ్డి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల సాయి, నాయకులు ఎల్సాని పర్శరాం రెడ్డి, సర్పంలు, చెరుకు బాలయ్య, కార్తీక్ లు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చాటిన ఐపీఎస్ విద్యార్థులు

**సుల్తానాబాద్,డిసెంబర్ 30(జనంసాక్షి) :**
ఇడాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఇగ్నైట్ గ్రాండ్ ఫైనల్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో ఘన విజయాలు సాధించారు. ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన ఇడాక్ ఇగ్నైట్ గ్రాండ్ ఫైనల్ పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న పోటీదారులతో పోటీపడి, వివిధ కేటగిరీలలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చి బహుమతులు అందుకున్నారు.ఫలితాల్లో ఎం. సంప్రీత్ సంగీత వాయిద్య విభాగంలో ప్రథమ బహుమతి, ఎం. సాత్విక గానం విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. అకాడెమిక్స్ విభాగంలో పి. కృశిక, ఆర్. వికాస్ ఇద్దరూ ప్రథమ బహుమతి గెలుచుకొని తమ ప్రతిభను నిరూపించారు.
అదేవిధంగా డి.ఎస్. జతిన్ సంగీత వాయిద్య విభాగంలో ద్వితీయ బహుమతి, ఎం. సంచిత్ రోల్ ప్లే విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు. కె. శ్రీహిత శాస్త్రీయ నృత్య విభాగంలో తృతీయ బహుమతి పొందగా, ఐరా మాన్వా రోల్ ప్లే విభాగంలో అద్భుత ప్రదర్శనకు గాను ప్రత్యేక జ్యూరీ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఉపాధ్యాయ బృందం విజేతలను అభినందించి, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం ,తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని వారు తెలిపారు.విజేతలకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐత్ రాజు పల్లి గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి



**సుల్తానాబాద్, డిసెంబర్ 30 (జనంసాక్షి) :**
మండలం లోని ఐత్ రాజు పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆకస్మికంగా తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి పన్ను 100% పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యను నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన దీకొండ భూమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సమ్మిరెడ్డి తో పాటు సర్పంచ్ దీకొండ భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన, మంచరామి గ్రామసర్పంచ్ ఉప్పు లక్ష్మి తిరుపతి



**సుల్తానాబాద్, డిసెంబర్ 30 (జనంసాక్షి) :**
ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలోని మంచరామి, గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సర్పంచ్ ఉప్పు లక్ష్మి తిరుపతి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర పర్వదినాన ఉత్తర ద్వారా దర్శనం చేసుకోవడం, విష్ణుమూర్తి ఆరాధన చేయడం విశేష పుణ్యఫలాన్ని ఇస్తుందని భక్తుల విశ్వాసం.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి తిరుపతి మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి నాడు స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ శాంతి, సుఖసమృద్ధులు కలగాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజ లందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయంలో భక్తుల సందడి నెలకొని, ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.

## బీజేవైఎం మండల అధ్యక్షునిగా కొమ్మిడి రాజేందర్ రెడ్డి నియామకం



**సుల్తానాబాద్,డిసెంబర్30(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ బిజెపి మండల నూతన అనుబంధ సంఘాల కమిటీలను నియామకం చేసినట్లు బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ తెలిపారు. బీజేవైఎం మండల అధ్యక్షునిగా రాముని పల్లి గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నేత, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షునిగా మెండే శంకరయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షునిగా వడ్లకొండ మహేష్, మహిళా మోర్చా మండల అధ్యక్షునిగా మల్కా భాగ్యలక్ష్మి లను నియామకం చేసినట్లు మండల బిజెపి అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆదేశాల మేరకు నూతన నియమాకాలు చేపట్టామని, వీరి పదవి కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని కందుల శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## రిజర్వేషన్ అనుకూలిస్తే మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డులో పోటీ చేస్తా!

**- సీనియర్ బి ఆర్ఎస్ నేత కటు కం మహేష్ యాదవ్**



**సుల్తానాబాద్,డిసెంబర్ 30(జనంసాక్షి) :**
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డులో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తానని సుల్తానాబాద్ పట్టణం యాదవ నగర్ కు చెందిన సీనియర్ బి ఆర్ఎస్ యువ నేత కటు కం మహేష్ యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం మహేష్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా, బి ఆర్ఎస్ పార్టీలోసు శిక్షితుడైన కార్యకర్తగా పనిచేస్తున్నానని, మున్సిపల్ ఎన్నికల్లో అందరూ సహకారంతో రిజర్వేషన్ అనుకూలిస్తే కౌన్సిలర్ గా పోటీ చేస్తానని తెలిపారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, గర్రెపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు విద్యార్థి జేఏసీ సీనియర్ నేత సూర శ్యామ్, పట్టణ అధ్యక్షులు గుణపతి ఇంకా అనేకమంది బిఆర్ఎస్ పెద్దల సహకారంతో రిజర్వేషన్ అనుకూలిస్తే పోటీలో ఉంటానని స్పష్టం చేశారు.

## మండలంలో యూరియా కొరత లేదు!

**◆ రైతులందరికీ యూరియా పంపిణీ చేయాలి**
**◆ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ బోర్డు ధరల పట్టిక కచ్చితంగా ప్రదర్శించాలి ◆ ఏవో పైడితల్లి**

**సుల్తానాబాద్,డిసెంబర్ 30 (జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మండలంలో రైతులందరికీ సరిపడ యూరియా నిలువలు ఉన్నాయని, రైతులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, యూరియా సరపర చేస్తామని మండల వ్యవసాయ అధికారి పైడితల్లి అన్నారు. మంగళవారం మండలంలోని కాట్నపల్లి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి పైడితల్లి ఎరువుల డీలర్లు, సొసైటీల సిఈఓలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి పైడితల్లి మాట్లాడుతూ, ఎరువుల అమ్మకం దారులు విధిగా ఎరువుల దుకాణం వద్ద స్టాక్ బోర్డుతో పాటు ధరల పట్టికను కచ్చితంగా ప్రదర్శించాలని సూచించారు. అంతేకాకుండా పర్టిలైజర్ బుకింగ్ యాప్ లో యూరియా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే ఈపాస్ లో నమోదు చేసి యూరియా విక్రయించాలన్నారు. అమ్మిన తర్వాత స్టాక్ రిజిస్టర్ లో ఎంట్రీ చేసి రసీదు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఫర్టిలైజర్స్ డీలర్లు ప్రాథమిక సహకార సంఘ సీఈవోలు చిన్నకల్వలవల్ల కొండ రమేష్, సుల్తానాబాద్ సీఈవో బూర్గు సంతోష్, సుద్దాల సీఈవో,పెరకసతీష్, కనుకుల సీఈవో,బొంగోని దేవేందర్ గౌడ్, గర్రెపల్లి సీఈవో నబియోద్దీన్, పాల్గొన్నారు.



### అంతటి రాయలింగు గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్,డిసెంబర్ 30 (జనంసాక్షి) :** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి అంతటి రాయలింగు గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో మంగళవారం ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నయ్య గౌడ్ నివాసానికి వెళ్లి అంతటి రాయలింగు గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అన్నయ్య గౌడ్ కు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

**రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి తిరుమల కాంతి కృష్ణ**



**వేములవాడ, డిసెంబర్ 30 (జనంసాక్షి)**
వేములవాడ పట్టణంలో పాఠశాల సముదాయ సమావేశంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతి కృష్ణ హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 1/2005 ఆక్ట్ రద్దు పరచడం, ముఖ్యమంత్రి మాట ఇచ్చిన ప్రకారం డి ఎ లు, మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా పి ఆర్ సి ని వెంటనే విడుదల చేయాలని, దాంతోపాటుగా మిగిలిపోయిన భాషా పండితులందరికీ త్వరలోనే పదోన్నతులు కల్పించాలని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఉద్యోగుల బెనిఫిట్స్ సకాలంలో చెల్లించి ప్రభుత్వ ప్రతిష్టను పెంచుకోవాలని కోరారు. ప్రతి హిందీ, తెలుగు ఉపాధ్యాయుడు సంఘంలో కొనసాగుతూ సంఘ పటిష్టతకు పాటుపడాలని సంఘాన్ని బలోపేతం చేసి ఉపాధ్యాయులకు వచ్చే ప్రతి సమస్యను సంఘం ద్వారా తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోనె బాలిరెడ్డి, సహ అధ్యక్షుడు మహేష్, కార్యదర్శి రవి, రాష్ట్ర బాధ్యులు నాగుల బిక్షపతి, లక్ష్మీనారాయణ, దయానంద్, లక్ష్మి నర్సయ్య ,స్వరూప, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మెనూ తప్పకుండా పాటించాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వేములవాడ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**

వేములవాడ (జనంసాక్షి):
విద్యార్థులకు మెనూ కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం(మానాల) ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్, స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యాలయంలో విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని, ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు.

